JAYABHERIDAILY.COM
ప్రభాత
# జయభేరి
తెలుగు దినపత్రిక
ప్రజల పక్షాన అక్షర యజ్ఞం
మేడ్చల్ - మల్కాజగిరి । శుక్రవారం 01-08-2025
Medchal - Malkajgiri । Friday 01-08-2025
jayabherinews
సంపుటి : 02 । సంచిక : 69 । పేజీలు : 8 । వెల : 5
Vol. 02 । Issue 69 । Pages : 8 । ₹: 5

## మిస్సెస్ ఇండియాగా విజయలక్ష్మి..

అన్నమయ్య జిల్లాకు అరుదైన గౌరవం దక్కింది. సంబేపల్లి మండలం మినుమరెడ్డి గారి పల్లికి చెందిన కవ్వం విజయలక్ష్మి మిస్సెస్ ఇండియాగా ప్రతిభ కనబరిచింది. 50 ఏళ్ల విజయలక్ష్మి చిత్తూరు జిల్లాలో హెచ్పీసీఎల్ డీలర్‌గా ఉంటుంది. హైదరాబాద్ SBIలో చీఫ్ మేనేజర్‌గా ఆడిటింగ్ వింగ్‌లో పనిచేస్తున్న భర్త మహేష్ చక్రవర్తి ప్రోత్సాహంతో మిస్సెస్ ఇండియా పోటీల్లో పాల్గొనింది. 25 ఏళ్ల నుంచి 65 ఏళ్ల లోపు వయసు ఉన్న మహిళలకు నిర్వహించిన మిస్సెస్ ఇండియా కాంటెస్ట్ రెండు నెలల పాటు జరిగింది. తెలంగాణ నుంచి పోటీలో నిలిచిన విజయలక్ష్మి ఆన్లైన్‌లో జరిగిన రౌండ్స్‌లో గ్రాండ్ ఫినాలే కి ఎంపికైంది.



18 మంది గ్రాండ్ ఫినాలేలో పోటీ పడగా నాలుగు రౌండ్లలో ప్రతిభను కనబరిచి మిస్సెస్ ఇండియాగా విజయలక్ష్మి కిరీటాన్ని దక్కించుకుంది.



## కేంద్ర కేబినెట్ భేటీలో తీసుకున్న
# ఆరు కీలక నిర్ణయాలు

**రైతులకు, సహకార రంగానికి మేలు చేసే విధంగా కేంద్ర కేబినెట్ కీలక నిర్ణయాలు తీసుకుంది. నేషనల్ కోఆపరేటివ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌కి 2 వేల కోట్లు ఆర్థిక సాయాన్ని కేంద్రం ప్రకటించింది. పీఎం కిసాన్ సంపద యోజనకు రూ.6520 కోట్లు కేటాయించారు.**

**జయభేరి, న్యూ డిల్లీ జూలై 31:**

ప్రధాని మోదీ అధ్యక్షతన జరిగిన కేంద్ర కేబినెట్ సమావేశంలో ఆరు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. నాలుగు రైల్వే ప్రాజెక్ట్‌లకు కేబినెట్ ఆమోదం తెలిపింది. వ్యవసాయ రంగాన్ని మరింత బలోపేతం చేసేందుకు ప్రధాని మోదీ అన్ని చర్యలు తీసుకుంటున్నారని కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ వెల్లడించారు. వ్యవసాయ రంగానికి గత పదేళ్లలో 9 లక్షల కోట్లు ఖర్చు చేశారని అన్నారు. సహకార రంగాన్ని బలోపేతం చేసేందుకు NCDCకి భారీగా నిధులు కేటాయించారు. నేషనల్ కోఆపరేటివ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ..NCDCకి కు రూ.2 వేల కోట్లు ఆర్థిక సాయాన్ని ఇచ్చేందుకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. గ్రాంట్ ఇన్ఎయిడ్ కింద నాలుగేళ్లపాటు దీన్ని అందిస్తారు. రుణాల కింద మరిన్ని నిధులు సమకూర్చుకోవడానికి ఈ నిర్ణయం ఉపయోగపడుతుందని ప్రభుత్వం వెల్లడించింది. ప్రధానమంత్రి మోదీ అధ్యక్షతన జరిగిన ఆర్థిక వ్యవహారాల కేబినెట్ కమిటీ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ వెల్లడించారు. దేశంలో 8.25లక్షలకు పైగా ఉన్న సహకార సంఘాల్లోని 29 కోట్ల మంది సభ్యులకు ఈ కార్పొరేషన్ రుణాలు అందిస్తుంది. వీరిలో 94శాతం మంది రైతులే ఉన్నారు. కేంద్రం అందించే ఈ ఆర్థిక సాయం

...మిగతాది 2 లో

# స్పీకర్ కు 3 నెలల గడువు
## అనర్హత ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోవాలన్న సుప్రీం



**జయభేరి, హైదరాబాద్, జూలై 31 :**

తెలంగాణలో పార్టీ మారిన ఎమ్మెల్యేల అనర్హత వేటు పిటిషన్లపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఎమ్మెల్యేల అనర్హతపై మూడు నెలల్లో స్పీకర్ నిర్ణయం తీసుకోవాలని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చింది. ఈ పిటిషన్లపై కచ్చితంగా 3 నెలలకు మించకుండా నిర్ణయం తీసుకోవాలని సుప్రీం తీర్పులో ఆదేశించింది. పార్టీ మారిన ప్రజాప్రతినిధులపై అనర్హత వేటు కోర్టు వేయాలన్న విజ్ఞప్తిని సుప్రీంకోర్టు తోసిపుచ్చింది. 'ఆపరేషన్ సక్సెస్.. పేషెంట్ డైడ్' అనే తీరుగా వ్యవహరించడం సరికాదని పేర్కొంది. గతంలో అనర్హత పిటిషన్ పై తెలంగాణ హైకోర్టు డివిజన్ బెంచ్ ఇచ్చిన తీర్పును సుప్రీంకోర్టు కొట్టివేసింది. స్పీకరే మూడు నెలల్లో పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేల అనర్హతపై నిర్ణయం తీసుకోవాలని తీర్పు ఇవ్వడంతో ఈ అంశంపై ఉత్కంఠ వీడలేదు. ఏళ్ల తరబడి ఫిరాయింపు పిటిషన్లు పెండింగ్‌లో ఉంచుకోవడం సరికాదని... అనర్హతపై సుప్రీంకోర్టులో పిటిషన్లు వేసిన తర్వాత స్పీకర్ ఎమ్మెల్యేలకు నోటీసులు ఇవ్వడంతో పాటు చర్యలు తీసుకోవాలని సూచించింది. పార్టీ ఫిరాయింపుల చట్టం పై పార్లమెంట్ నిర్ణయం

...మిగతాది 2 లో

# తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం..



**రాష్ట్రంలో మరో డిస్కం ఏర్పాటు! ఇంధనశాఖపై సమీక్షలో తెలంగాణ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో విద్యుత్ శాఖ ప్రక్షాళన కోసం సంస్కరణలు చేపట్టాలని అధికారులను సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. ఇందులో భాగంగానే రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న ఎస్‌పీడీసీఎల్, ఎన్‌పీడీసీఎల్‌తో పాటు కొత్తగా మరో డిస్కమ్ ఏర్పాటుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు.**

**జయభేరి, హైదరాబాద్, జూలై 31:**

తెలంగాణలో కొత్తగా మరో డిస్కమ్ ఏర్పాటు చేయాలని రేవంత్ సర్కార్ నిర్ణయించింది. విద్యుత్ విభాగం ప్రక్షాళనకు అవసరమైన సంస్కరణలు అమలు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ప్రస్తుతం ఎస్‌పీడీసీఎల్, ఎన్‌పీడీసీఎల్ ఉండగా.. మరో డిస్కం ఏర్పాటుకు ప్రణాళికలు రూపొందించాలని.. అందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇంధన శాఖపై జూబ్లీహిల్స్ సీఎం నివాసంలో ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, ఇతర ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమీక్షించారు. రాష్ట్రవ్యాప్తంగా వ్యవసాయానికి,

...మిగతాది 2 లో

# 'అన్నదాత సుఖీభవ' అమలు

- 46,85,838 మంది రైతులకు పథకంతో లబ్ది
- మొదటివిడతలో ఒక్కో రైతుకు రూ.5,000
- రూ.2,342.92 కోట్ల నిధుల కేటాయింపు
- కేంద్రం ఇచ్చే రూ.2 వేలతో కలిపి మొత్తం రూ.7 వేలు జమ
- ప్రకాశం జిల్లా దర్శిలో ప్రారంభించనున్న సీఎం చంద్రబాబు
- ఒకరోజు ముందే 'మనమిత్ర' ద్వారా లబ్దిదారులకు సందేశం
- సాగునీటి ఎద్దడి, ఎరువుల కొరత రానివ్వకండి
- సందేహాల నివృత్తికి 155251 టోల్ ఫ్రీ నెంబర్



**జయభేరి, అమరావతి, జూలై 31:**

కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ హామీల అమలులో భాగంగా 'అన్నదాత సుఖీభవ' పథకాన్ని ఆగస్ట్ 2న అమలు చేయాలని నిర్ణయించింది. ప్రకాశం జిల్లా దర్శి మండలం వీరాయపాలెంలో ఈ పథకాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రారంభించనున్నారు. దీంతో రాష్ట్రంలోని 46,85,838 మంది రైతులు లబ్ది పొందుతారు. మొదటి విడతలో రాష్ట్ర వాటాగా ఒక్కో రైతుకు రూ.5,000 చొప్పున మొత్తం రూ.2,342.92 కోట్ల నిధుల్ని వారి ఖాతాలో ప్రభుత్వం నేరుగా జమ చేయనుంది.

...మిగతాది 2 లో



# సుప్రీం తీర్పును స్వాగతించిన కేటీఆర్

- చెప్పిన నీతులను రాహుల్ ఆచరణలో చూపించాలి.. కేటీఆర్

**జయభేరి, హైదరాబాద్ :**

సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుపై భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుని భారత రాష్ట్ర సమితి స్వాగతిస్తున్నది.కొంతమంది ప్రజాప్రతినిధులు అడ్డదారులు తొక్కినంత మాత్రాన భారతదేశ ప్రజాస్వామిక వ్యవస్థ నాశనం కాదని నిరూపించిన సుప్రీంకోర్టుకు ధన్యవాదాలని అన్నారు. గత ఎన్నికల సందర్భంగా పాంచ్ న్యాయం పేరుతో పార్టీ మారితే ఆటోమేటిక్గా అనర్హత వర్తించాలని చెప్పిన రాహుల్ గాంధీ సుప్రీంకోర్టు

...మిగతాది 2 లో

# ట్రంప్ అనంతా పనిచేసేశాడు



2 లో

# రైతులను ఆదుకోవాలి

7 లో



# భారత ఆర్థిక వ్యవస్థ క్షీణించింది

- అదానీకి సహాయం చేసేందుకు బీజేపీ ప్రభుత్వం దేశ ఆర్థిక వ్యవస్థను నాశనం చేసింది
- రాహుల్ గాంధీ విమర్శలు..!

**జయభేరి, న్యూ డిల్లీ జూలై 31:**

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్‌పై 25శాతం సుంకాలు విధించడంపై కాంగ్రెస్ ఎంపీ, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ప్రధాని నరేంద్ర మోదీపై మండిపడ్డారు. ట్రంప్ 3032 సార్లు కాల్పుల విరమణపై ప్రకటన చేరశారని.. ఐదు భారతీయ జెట్ విమానాలు కూలిపోయాయని వ్యాఖ్యానించారన్నారు. ట్రంప్ తాజాగా సుంకాలు విధిస్తామని చెబుతున్నారని.. అయినా ప్రధాని నరేంద్ర మోదీ ఎందుకు సమాధానం

...మిగతాది 2 లో

మొదటిపేజీ తరువాయి

## భారత ఆర్థిక వ్యవస్థ క్షీణించింది

చెప్పలేకపోతున్నారని ప్రశ్నించారు. దీని వెనుక అసలు కారణాలు ఏంటి? ఆయనపై ఎవరి నియంత్రణ ఉంది? విదేశాంగ మంత్రి ప్రసంగాలు చేస్తూ.. దేశ విదేశాంగ విధానం ఆకట్టుకుంటుందని చెబుతున్నారని విమర్శించారు. ఓ వైపు అమెరికా.. మరో వైపు చైనా వెంట పడుతోందని.. ప్రతినిధి బృందాలను పంపినా ఓ దేశం పాకిస్తాన్ వైఖరిని ఖండించలేదన్నారు.దేశాన్ని ఎలా పరిపాలిస్తున్నారంటూ నిలదీశారు. పూర్తిగా గందరగోళ పరిస్థితి ఉందని.. మోదీ తన ప్రసంగంలో చైనా, ట్రంప్ పేర్లను ప్రస్తావించలేదని.. పాకిస్తాన్ సైనిక అధిపతితో అమెరికా అధ్యక్షుడు ట్రంప్ భోజనం చేస్తున్నారని.. తాము గొప్ప విజయం సాధించామని ప్రధాని చెబుతున్నారంటూ విమర్శలు గుప్పించారు. భారత ఆర్థిక వ్యవస్థ క్షీణించిందని ట్రంప్ చేసిన వ్యాఖ్యలు నిజమేనని రాహుల్ గాంధీ అన్నారు. ఈ విషయం ప్రధాని, ఆర్థిక మంత్రి తప్ప అందరికీ ఈ విషయం తెలుసునన్నారు. ఈ విషయంలో ట్రంప్ వాస్తవాలు చెప్పినందుకు సంతోషంగా ఉందన్నారు. భారత ఆర్థిక వ్యవస్థ క్షీణిస్తుందని ప్రపంచమంతా తెలుసునని.. అదానీకి సహాయం చేసేందుకు బీజేపీ ప్రభుత్వం దేశ ఆర్థిక వ్యవస్థను నాశనం చేసిందన్నారు. మోదీ ఒకే వ్యక్తి పని చేస్తారని.. ఆ వ్యక్తి అదానీ మాత్రమేనన్నారు.

## 'అన్నదాత సుఖీభవ' అమలు

**రైతులకు సాయం భారం కాదు... బాధ్యత :**
అన్నదాత సుఖీభవ' అమలు సన్నద్ధతపై గురువారం సచివాలయంలో ఆర్థిక, రెవెన్యూ, జలవనరులు, వ్యవసాయ శాఖల ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షలో పాల్గొన్న జిల్లా కలెక్టర్లకు ముఖ్యమంత్రి పలు ఆదేశాలు జారీ చేశారు. అర్హులైన ప్రతి రైతుకూ అన్నదాత సుఖీభవ అందాలని, రైతులకు చేయూతనివ్వడం భారం కాదు.. బాధ్యతగా గుర్తు పెట్టుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు. రైతులకు నిధులే కాదు.. నీళ్లూ ఇస్తున్నామని చెప్పారు.

**ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకున్నాం :**
'ఆగస్ట్ 2న 'అన్నదాత సుఖీభవ' పథకం అమలు కార్యక్రమం పండుగ వాతావరణంలో జరగాలి. గ్రామ సచివాలయం నుంచి పంచాయతీలు, మండల కేంద్రాలు, నియోజకవర్గ కేంద్రాల స్థాయిలో ఈ కార్యక్రమం నిర్వహించాలి. గత ప్రభుత్వం అన్ని వ్యవస్థలను చిన్నాభిన్నం చేసింది. నాడు ఆర్థిక విధ్వంసం జరిగింది. ప్రతీ వ్యవస్థను పునర్నిర్మిస్తున్నాం. ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు ప్రయత్నిస్తున్నాం. రైతులకు హామీ ఇచ్చినట్టుగానే 'అన్నదాత సుఖీభవ'ను అమలు చేసి చూపించాం. పథకాలు అమలు చేస్తూ ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకున్నాం. చేసిన మంచిని ప్రజలకు చెప్పాలి. రాజకీయ నేతలు పాలసీలు మాత్రమే తయారు చేస్తారు.. వాటిని అమలు చేసేది అధికారులే. వ్యవస్థలో అందరూ జవాబుదారీతనంతో వ్యవహరించాలి. అన్నదాత సుఖీభవ అందుకునే రైతులకు సెల్ ఫోన్లకు ఒకరోజు ముందే 'మనమిత్ర' ద్వారా సందేశాలు వెళ్లాలి. రైతులు తమ ఖాతాలను యాక్టివేట్ చేసుకునేలా వారికి అవగాహన కల్పించండి.' అని ముఖ్యమంత్రి అన్నారు.

## కేంద్ర కేబినెట్ భేటీలో తీసుకున్న ఆరు కీలక నిర్ణయాలు

ద్వారా అదనంగా మరో రూ.20వేల కోట్ల రుణాలను ఎన్‌సీడీసీ సమకూర్చుకునే అవకాశం ఉంది. ప్రస్తుతం ఎన్‌సీడీసీ రుణ రికవరీ రేటు 99.8శాతంగా ఉండగా.. సున్నా ఎన్‌పీఏ ఉన్నట్లు కేంద్ర మంత్రి తెలిపారు. పీఎం కిసాన్ సంపద యోజనకు రూ.6520 కోట్లు కేటాయించారు. దేశవ్యాప్తంగా 100 ఫుడ్ టెస్టింగ్ ల్యాబ్‌లు ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. యూపీ లోని ఇటార్సీ నుంచి నాగ్‌పూర్ వరకు కొత్త హైవే నిర్మాణానికి కేబినెట్ ఆమోదం తెలిపింది. శంభాజీ నగర్‌పర్బనీ మధ్య రైల్వే డబ్లింగ్ పనులకు కేబినెట్ ఆమోదం తెలిపింది.

## తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం..

ప్రభుత్వ విద్యా సంస్థలకు, గృహజ్యోతి పథకానికి ఇచ్చే 200 యూనిట్ల ఉచిత విద్యుత్‌ను కొత్త డిస్కం పరిధిలోకి తీసుకురావాలని.. దీనికి రాష్ట్రమంతా ఒకే యూనిట్‌గా కొత్త డిస్కమ్ పరిధి ఉండాలని సీఎం తెలిపారు. కొత్త డిస్కం ఏర్పాటు వల్ల ఇప్పుడున్న విద్యుత్ పంపిణీ సంస్థల పనితీరు మెరుగుపడి.. జాతీయ స్థాయిలో రేటింగ్ పెరుగుతుందన్నారు. డిస్కంల పునర్వ్యవస్థీకరణతో పాటు విద్యుత్ సంస్థలపై ఇప్పుడున్న అప్పులభారం తగ్గించాలని సూచించారు. అప్పులపై పది శాతం వరకు వడ్డీలు చెల్లిస్తూ డిస్కంలు డీలా పడ్డాయని తెలిపారు. తక్కువ వడ్డీలు ఉండేలా రుణాలను రీస్ట్రక్చర్ చేసుకునేలా వెంటనే ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు సీఎం. అలాగే రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ కార్యాలయాలు, విద్యుత్ సంస్థల్లో సోలార్ విద్యుత్ వినియోగాన్ని అందుబాటులోకి తేవాలని అధికారులను ఆదేశించారు సీఎం. సోలార్ ప్లాంట్ల ఏర్పాటు కోసం అనువైన భవనాలను గుర్తించే బాధ్యత కలెక్టర్లు తీసుకోవాలని సీఎం రేవంత్‌రెడ్డి దిశానిర్దేశం చేశారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాలపై సోలార్ ప్లాంట్లు ఏర్పాటుకు జిల్లాల వారీగా కలెక్టర్లు అనువైన భవనాలను యుద్ధప్రాతిపదికన గుర్తించాలని చెప్పారు సీఎం. దీని కోసం ఆర్అండ్‌బీ శాఖతో సమన్వయం చేసుకుని రాష్ట్ర సచివాలయానికి సౌర విద్యుత్ అందించే విధంగా ఏర్పాట్లు చేయాలన్నారు. ఎండాకాలంలో సచివాలయంలో వాహనాల పార్కింగ్ ఇబ్బందిగా మారిన నేపథ్యంలో వాహనాల పార్కింగ్‌నకు అనువుగా సోలార్ రూఫ్‌టాప్ షెడ్స్ ఏర్పాటు చేయాలని చెప్పారు. ఇందిర సోలార్ గిరి జల వికాసం పథకం రాష్ట్రంలోని అన్ని గిరిజన, ఆదివాసీ తండాలు, ఏజెన్సీ ఏరియాల్లో అమలు చేయాలని నిర్దేశించారు. వచ్చే మూడేళ్లలో 2 లక్షల 10 వేల మంది ఎస్టీ రైతులకు ఈ పథకం వర్తింపజేయాలని, 6 లక్షల ఎకరాలకు సౌర విద్యుత్ పంపుసెట్లను అందించి లక్ష్యాన్ని చేరుకోవాలన్న సూచించారు.

## సుప్రీం తీర్పును స్వాగతించిన కేటీఆర్

తీర్పుని స్వాగతిస్తారని ఆశిస్తున్నాను. రాహుల్ గాంధీ చెప్పే మాటలకి, నీతులను కట్టుబడి ఉండాలని సవాలు విసిరారు. దమ్ముంటే, నిజాయితీ ఉంటే అనర్హత వేటు విషయంలో పంచ న్యాయ పేరుతో చెప్పిన నీతులను ఆచరణలో చూపించాలని రాహుల్ గాంధీకి కేటీఆర్ సవాలు విసిరారు. రాహుల్ గాంధీ, కాంగ్రెస్ పార్టీ స్పీకర్ పదవిని అడ్డం పెట్టుకొని భారత రాజ్యాంగాన్ని మరింత కాలం అవహేళన చేయబోరని ఆశిస్తున్నాను. పార్టీ మారిన పదిమంది ఫిరాయింపు ఎమ్మెల్యేల విషయంలో మరింత విచారణ అవసరం లేదు . కాంగ్రెస్ పార్టీ అధికారిక కార్యక్రమాల్లో ప్రతిరోజు పాల్గొంటున్న ఈ ఫిరాయింపు ఎమ్మెల్యేల పైన వెంటనే అనర్హత విధిస్తూ నిర్ణయం తీసుకోవాలని అన్నారు. భారత రాష్ట్ర సమితి తరపున సుప్రీం కోర్టులో వాదించిన న్యాయ బృందానికి ధన్యవాదాలు . పార్టీ తరఫున ఎన్నికైన 10 ఎమ్మెల్యేలు ప్రలోభాలకు లొంగి పార్టీ మారినా.... కష్టకాలంలో పార్టీ వెంట నిలిచిన లక్షల మంది కార్యకర్తలకు కేటీఆర్ ధన్యవాదాలు చెప్పారు. రానున్న మూడు నెలల కాలంలో 10 నియోజకవర్గాల్లో జరిగే ఉప ఎన్నికలకు మా పార్టీ సిద్ధం అవుతుంది . ఈ దిశగా పని చేద్దామని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

## ఢిల్లీలో జరగనున్న నిరసనలకు సంపూర్ణ మద్దతు

■ ఉద్యోగ, ఉపాధ్యాయ విద్యార్థి విద్యావంతుల ఐక్యవేదిక

**జయభేరి, హైదరాబాద్:**

బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వడమే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం చేస్తున్న కృషికి తాము సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు ఉద్యోగ ఉపాధ్యాయ విద్యార్థి విద్యావంతుల జేఏసీ పేర్కొంది. సోమాజిగూడ ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జేఏసీ నేతలు దేవరకొండ సైదులు, కిరణ్ కుమార్, సుంకర శ్రీనివాస్ మాట్లాడుతూ జనాభాలో సగానికి పైగా ఉన్న బీసీలకు న్యాయం చేయడమే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుందని చెప్పారు. రిజర్వేషన్ల సాధనకు చివరి అడుగులు వేస్తున్న వేళ తామంతా ప్రభుత్వానికి అండగా ఉండాలని నిర్ణయించినట్లు చెప్పారు. ఇందులో భాగంగా ఢిల్లీలో ఈనెల 5 6 7 తేదీలలో జరగనున్న వివిధ నిరసన కార్యక్రమాల్లో తాము సైతం పాల్గొంటున్నట్లు చెప్పారు. బీసీల స్థితిగతులను అధ్యయనం కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ఇచ్చిన హామీని నెరవేర్చేందుకు ఇక్కడి ప్రభుత్వం వడివడిగా అడుగులు వేస్తూ ఉండడం హర్షణీయమని అన్నారు. కేంద్ర ప్రభుత్వం బీసీల న్యాయమైన డిమాండ్ ను తక్షణమే నెరవేర్చాలని కోరారు.

# ట్రంప్ అన్నంతా పనిచేసేశాడు

ఫ్రెండూ ఫ్రెండూ అంటూనే భారత్‌పై 25 శాతం సుంకం బాంబ్‌ను భారత్‌పై వేసిన డోనాల్డ్ ట్రంప్ గట్టి షాక్ ఇచ్చారు. ట్రూత్ సోషల్‌లో ట్రంప్ ఈ ప్రకటన చేశారు.ఆగస్టు 1 నుంచి భారత్ నుంచి వచ్చే ఉత్పత్తులపై అమెరికా 25 శాతం టారిఫ్‌ను విధిస్తుందని తెలిపారు.డోనల్డ్ ట్రంప్ ఇప్పటికే పలు దేశాలపై టారిఫ్‌లు విధిస్తున్నట్లు ప్రకటించారు. అయితే, చర్చల కోసం ఈ టారిఫ్‌లను ప్రస్తుతం నిలిపివేశారు.ట్రేడ్ డీల్‌పై చర్చల కోసం ఆగస్టు 1ని తుది గడువుగా నిర్ణయించారు.




''భారత్‌లో ఏ దేశంలో లేని విధంగా అత్యంత కఠినమైన, అన్యాయమైన వాణిజ్య ఆంక్షలు ఉన్నాయి. అంతేకాక, భారత్ పెద్ద మొత్తంలో సైనిక ఆయుధాలను రష్యా నుంచి కొంటోంది. యుక్రెయిన్‌లో రష్యా చేస్తోన్న దాడులను ఆపాలని ప్రతి ఒక్కరూ కోరుకుంటుంటే, చైనాతో పాటు భారత్ కూడా రష్యాకు అతిపెద్ద చమురు కొనుగోలుదారుగా ఉంది'' అని ట్రూత్ సోషల్‌లో ట్రంప్ రాశారు.''ఇవన్నీ అంత మంచివి కావు. వీటన్నింటికీ భారత్‌పై ఆగస్టు 1 నుంచి జరిమానాతో సహా 25 శాతం సుంకాలను విధిస్తున్నాం. ఈ అంశంపై దృష్టి సారించినందుకు ధన్యవాదాలు, మేక్ అమెరికా గ్రేట్ అగైన్'' అని ట్రంప్ తన ట్రూత్ సోషల్‌లో పేర్కొన్నారుట్రేడ్ డీల్‌పై భారత్, అమెరికా మధ్య ప్రస్తుతం చర్చలు జరుగుతున్నాయి. కానీ, ఇంకా ఎటువంటి ఒప్పందం కుదరలేదు.ఇక ఇప్పుడు పాక్ తో చేతులు కలిపి భారత్ పై సంచలన వ్యాఖ్యలు చేశారు. 25% సుంకాలు భారత్ పై విధించిన అమెరికా మరోవైపు దాయాది దేశం పాకిస్తాన్‌తో దోస్తీ చేసి చమురు నిల్వలను అభివృద్ధి చేసే దిశగా డీల్ కుదుర్చుకున్నట్లు ప్రకటించారు. పైగా ఎమో ?ఎవరికి తెలుసు ఏదో ఒక రోజు పాకిస్తాన్ కూడా భారత్‌కు ఇంధనం విక్రయించవచ్చు అని అన్నారు. ఇండియా తమ మిత్ర దేశం అంటూ బిల్డప్ ఇచ్చే ట్రంప్ దాయాదితో చేతులు కలపడం పై రాజకీయ, వాణిజ్య వర్గాల్లో ఆందోళన వ్యక్తం అవుతోంది.అయితే ఆ కొద్దిసేపటి తర్వాత మోదీ నా ఫ్రెండ్ ట్రేడ్ డీల్ పై ఇంకా చర్చలు కొనసాగుతున్నాయని ట్రంప్ వ్యాఖ్యలు చేశారు.

ఇండియా యుఎస్ ప్రకటించిన 25% ట్యారీఫ్ పెనాల్టీ పై ఇంకా చర్చలు జరుగుతున్నాయన్నారు. ఇండియా అధికంగా ట్యారిఫ్స్ విధించడం, బ్రిక్స్ మెంబర్‌గా ఉండటాన్ని సమస్యగా భావిస్తున్నాం. బ్రిక్స్ డాలర్‌కు ముప్పుగా మారింది. ఇది సహించం ట్యారిఫ్ పెనాల్టీ డీల్ పై ఈ వారంతంలో క్లారిటీ వస్తుందని వ్యాఖ్యలు చేశారు .ట్రంప్ వ్యాఖ్యలపై స్పందించిన కేంద్ర ప్రభుత్వం ఇరుదేశాల పరస్పర ప్రయోజనాల కోసం కొన్ని నెలలుగా సంప్రదింపులు జరుపుతున్నట్లు తెలిపింది. ద్వైపాక్షిక వాణిజ్యంపై ఎలా ఉండబోతుందో అధ్యయనం చేస్తున్నట్లు పేర్కొంది. దేశ ప్రయోజనాలను పరిరక్షించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామంది. 25% భారత్ పై సుంకం విధించిన డోనాల్డ్ ట్రంప్ పాకిస్తాన్‌తో వాణిజ్య ఒప్పందం కుదిరిందని ప్రకటించారు. దక్షిణ కొరియా నుంచి అమెరికాకు వచ్చే వస్తువులపై 15% సుంకం విధిస్తామన్నారు. ట్యారిఫ్‌పై వైట్ హౌస్ బిజీగా ఉందన్నారు. అయితే పాకిస్తాన్ తో భారీ చమురు నిల్వలు అభివృద్ధిపై రెండు దేశాలు కలిపి పని చేస్తాయని అమెరికా కొత్త ఒప్పందం పై సంతకం చేసిందన్నారు. ఇక భాగస్వామ్యాన్ని ముందుకు తీసుకెళ్లడానికి ఒక చమురు కంపెనీని కూడా ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. దీనివల్ల మన దేశానికి, ఎకానమీకి తీవ్ర నష్టం. యుఎస్ బెదిరింపులకు పీఎం భయపడకూడదు. పాక్ చైనాతో పాటు యూఎస్ సైతం మనకు పెద్ద సమస్యగా మారిందన్నారు.

మరో వైపుఇతర దేశాల నుంచి కొనుగోలు చేసే ఉత్పత్తులపై విధించే పన్నునే టారిఫ్ అంటారు.విదేశీ కంపెనీల పోటీ నుంచి నిర్దేశిత రంగాలను రక్షించేందుకు వివిధ దేశాలు సాధారణంగా ఈ టారిఫ్‌ను వేస్తుంటాయి.10 శాతం బేస్‌లైన్ టారిఫ్ అంటే.. ఒక వస్తువు ధర 10 డాలర్లు ఉంటే, దానిపై 1 డాలర్ పన్ను పడుతుంది. అంటే దిగుమతి చేసుకున్నందుకు మొత్తంగా అయ్యే ఖర్చు 11 డాలర్లు.అమెరికాకు విదేశీ వస్తువులను తీసుకొచ్చే కంపెనీలు ప్రభుత్వానికి ఈ పన్నులు చెల్లించాలి.కంపెనీలు ఈ మొత్తంలో కొంత భాగాన్ని లేదా అదనపు ఖర్చు మొత్తాన్ని వినియోగదారులకు బదలాయిస్తుంటాయి.అమెరికా వస్తువులను దిగుమతి చేసుకునే దేశాలు భారీగా పన్నులు విధిస్తే, అమెరికా దిగుమతి చేసుకునే ఉత్పత్తులపై కూడా భారీగా పన్నుల వడ్డింపు ఉంటుందని అధ్యక్షుడు ట్రంప్ చెబుతున్నారు.ట్రంప్ దీన్ని 'రెసిప్రోకల్ టారిఫ్' అంటున్నారు.భారత్‌పై ట్రంప్ 25 శాతం సుంకాలను విధించారు. పెనాల్టీ కూడా వేశారు.

ట్రంప్ కోసం నరేంద్ర మోదీ ప్రచారం చేశారు. 'అబ్ కీ బార్ ట్రంప్ సర్కార్' (ఈసారి ట్రంప్ ప్రభుత్వం) అంటూ నినాదాలు కూడా చేశారు. ఆయన్ను ఒక సోదరుడిలా ఆలింగనం చేసుకున్నారు. అందుకు బదులుగా, ఇలాంటి కఠినమైన సుంకాలను ట్రంప్ భారత్‌పై వేశారు. ఇది ప్రభుత్వ విదేశాంగ విధానపు వైఫల్యం. ఒక వ్యక్తి స్నేహం వల్ల దేశమంతా మూల్యం చెల్లించుకోవాల్సి వస్తోంది'' అని విమర్శించారు.'పరస్పర చర్చల తర్వాత ప్రెసిడెంట్ ట్రంప్ ఈ నిర్ణయం తీసుకున్నారని నేను అనుకోను. అమెరికా పరిపాలనా యంత్రాంగంతో మన వాణిజ్య మంత్రి నిత్యం చర్చలు జరుపుతున్నారు. ఈ అంశంపై చర్చల విషయంలో ఏదైనా అభ్యర్థన, డిమాండ్ ఉంటే పరిగణనలోకి తీసుకోవాలి. అప్పుడే భారత్ ఎలాంటి నష్టాన్ని ఎదుర్కోదు'' అని బీజేపీ ఎంపీ అశోక్ చవాన్ అన్నారు. టారిఫ్‌లపై ప్రకటనకు ముందు అమెరికా ప్రతినిధుల బృందం ఆగస్టు 25న న్యూఢిల్లీలో వాణిజ్య ఒప్పందంపై ఆరో విడత చర్చలకు రానున్నట్టు అధికారికంగా ప్రకటించడం గమనార్హం. ఈ నేపథ్యంలో ట్రంప్ చర్యను ఒత్తిడికి ఒక వ్యూహాత్మక ఎత్తుగడగా విశ్లేషకులు పరిగణిస్తున్నారు. ఇక, ఉక్రెయిన్ యుద్ధం తర్వాత రష్యా నుంచి భారత్ చమురు పెద్ద ఎత్తున కొనుగోలు చేస్తోంది. యుద్ధానికి ముందు 0.2% ఉండగా.. ఇప్పుడు సుమారు 3540% వరకు పెరిగాయి. ఈ విషయంలో చైనా తర్వాత రష్యా నుంచి ఆయిల్ దిగుమతి చేసుకుంటోన్న రెండో అతిపెద్ద దేశగా భారత్ నిలిచింది. అమెరికా, పశ్చిమ దేశాలు రష్యాపై ఒత్తిడి తేవాలని యత్నిస్తున్న సమయంలో, భారత్ వ్యవహారం తప్పుడు సంకేతాలు పంపుతోందని ట్రంప్ మండిపడుతున్నారు.

## స్పీకర్ కు 3 నెలల గడువు

తీసుకోవాలని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది. తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ నుంచి ఎన్నికైన 10 మంది ఎమ్మెల్యేలు పార్టీ ఫిరాయించి అధికార కాంగ్రెస్ పార్టీలో చేరారు అన్నది వ్యాజ్యం. వారిపై అనర్హత వేటు వేయాలని కోరుతూ బీఆర్ఎస్ నేతలు పిటిషన్లు దాఖలు చేసినప్పటికీ స్పీకర్ నిర్ణయం తీసుకోవడం లేదని, నిర్ణీత కాలవ్యవధిలో నిర్ణయం తీసుకునేలా స్పీకర్‌ను ఆదేశించాలని, లేదంటే నేరుగా అనర్హత వేటు విషయంలో సుప్రీంకోర్టే నిర్ణయం తీసుకోవాలని పిటిషనర్లు కోరారు. అనర్హత అభియోగాలు ఎదుర్కొంటున్న ఎమ్మెల్యేలలో దానం నాగేందర్ (ఖైరతాబాద్), ప్రకాష్ గౌడ్ (రాజేంద్రనగర్), గూడెం మహిపాల్ రెడ్డి (పటాన్‌చెరు), అరికెపూడి గాంధీ (శేరిలింగంపల్లి), కాలే యాదయ్య (చేవెళ్ల), సంజయ్ కుమార్ (జగిత్యాల), కడియం శ్రీహరి (స్టేషన్ ఘన్‌పూర్), పోచారం శ్రీనివాస్ రెడ్డి (బాన్సువాడ), తెల్లం వెంకట్రావ్ (భద్రాచలం), బండ్ల కృష్ణమోహన్ రెడ్డి (గద్వాల) ఉన్నారు. వీరిలో దానం నాగేందర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా ఉంటూనే కాంగ్రెస్ పార్టీ తరఫున బీఫాం తీసుకుని లోక్‌సభ ఎన్నికల్లో పోటీచేసి ఓడిపోయారు. మిగతా నేతలు పార్టీలు మారి కండువాలు కప్పుకోవడం లేదా విప్ బేఖాతరు చేయడం వంటి చట్ట ఉల్లంఘనలకు పాల్పడ్డారని పిటిషనర్లు వాదించారు.ఆ కేసు తెలంగాణ హైకోర్టు నుంచి సుప్రీంకోర్టు వరకు చేరుకుంది. సర్వోన్నత న్యాయస్థానంలో సుదీర్ఘ వాదోపవాదనలు జరిగాయి. స్పీకర్‌కు గడవు నిర్ణయించి ఆ లోగా నిర్ణయం తీసుకోవాలని ఆదేశించే అధికారం సుప్రీంకోర్టుకు లేదని స్పీకర్ తరపు న్యాయవాదులు వాదించారు. గతంలో అనేక కేసుల్లో రాజ్యాంగ ధర్మాసనాలు ఇచ్చిన తీర్పులు, రాజ్యాంగంలోని కొన్ని అధికరణల ప్రకారం సుప్రీంకోర్టు అధికారాలు ఏంటి అన్నది పిటిషనర్ల తరఫు న్యాయవాదులు వివరించారు. కోర్టు విచారణ సమయంలో ప్రతివాదులుగా ఉన్న ఎమ్మెల్యేల్లో గూడెం మహిపాల్ రెడ్డి, బండ్ల కృష్ణమోహన్ రెడ్డి తాము పార్టీ మారలేదని, BRSలోనే కొనసాగుతున్నామని తెలిపారు. మొత్తంగా ఈ వాదనల అనంతరం సుప్రీంకోర్టు కీలక తీర్పును వెలువరించింది.

**అందుకే మీకు ఈ పని అప్పగించింది..**
ఆ ప్రకారం తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ 3 నెలల్లోగా తన వద్దకు వచ్చిన అనర్హత వేటు పిటిషన్లపై విచారణ జరిపి నిర్ణయం తీసుకోవాలని సుప్రీంకోర్టు ధర్మాసనం ఆదేశించింది. పార్టీ ఫిరాయింపుల అభియోగాలు ఎదుర్కొంటున్న 10 మంది ఎమ్మెల్యేల్లో ఎవరైనా విచారణను మరింత జాప్యం చేసే ప్రయత్నాలు చేస్తే, అనుమతించవద్దని కూడా సుప్రీంకోర్టు ఆదేశించింది. ఒకవేళ అలా ఎవరైనా చేస్తే.. ఆ ఎమ్మెల్యేకు ప్రతికూలంగా నిర్ధారణకు రావొచ్చని కూడా వెల్లడించింది.

**సీజేఐ బీఆర్ గవాయ్ ఏమన్నారంటే..**
ఎన్నికల్లో గెలిచిన ప్రజా ప్రతినిధులు పార్టీల మార్పు ఎన్నో ఏళ్ల నుంచి చర్చకు వస్తోంది. దీన్ని నియంత్రించకపోతే ప్రజాస్వామ్యానికి ప్రమాదం



అని, ప్రజల తీర్పునకు ప్రయోజనం ఉండదన్న వాదనలు ఉన్నాయి. ఎమ్మెల్యేల అనర్హతపై తీర్పును కోర్టులు ఆలస్యంగా ఇవ్వకూడదనే ఉద్దేశంతో స్పీకర్‌కు గతంలోనే అధికారాన్ని ఇచ్చారు. కనుక ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్ల కేసులో తీర్పు ఇవ్వలేమని, ఇది కోర్టు ముందున్న అంశమన్నారు. ముఖ్యంగా ఆర్టికల్ 136, 226లకు సంబంధించి సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. కిహోటో హొల్లోహన్ కేసును కూడా పరిశీలించాం, న్యాయపరమైన పునఃసమీక్ష పరిమితంగా ఉందని గుర్తుచేశారు. ప్రజా ప్రతినిధుల పార్టీ మార్పు ప్రజాస్వామ్యానికి ముప్పు అని, వీటిని అదుపు చేయాల్సిన అవసరం ఎంతైన ఉందని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్ నేతృత్వంలోని ధర్మాసనం అభిప్రాయపడింది. సుప్రీంకోర్టు, 2024 నవంబర్ 22న తెలంగాణ హైకోర్టు డివిజన్ బెంచ్ ఇచ్చిన తీర్పును రద్దు చేసింది. ఎవరైనా ఎమ్మెల్యే ఈ పిటిషన్లపై నిర్ణయం తీసుకోవడాన్ని ఆలస్యం చేయడానికి ప్రయత్నిస్తే.. వారు తన చర్యలను అడ్డుకుంటున్నారని స్పీకర్ పరిగణించాలని సుప్రీంకోర్టు సూచించింది. బీఆర్ఎస్ నుంచి గెలిచి అధికార కాంగ్రెస్ పార్టీలో 10 మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలపై అనర్హత చర్యలు తీసుకోవాలని పార్టీ వేసిన పిటిషన్లపై ఇంకా ఉత్కంఠ కొనసాగుతోంది. సుప్రీంకోర్టు తీర్పులో ఆ అధికారం శాసనసభ స్పీకర్‌కు ఉందని.. 3 నెలల్లో చర్యలు ఆదేశించాలని ధర్మాసనం తీర్పు వెలువరించింది.

**ఉప ఎన్నికలకు సిద్ధం కావాలి.. కేడర్ తో కేటిఆర్**
బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎక్స్ వేదికగా సంచలన పోస్ట్ చేశారు. మరో 3 నెలల్లో ఉప ఎన్నికలు రాబోతున్నాయని.. పార్టీ శ్రేణులు అందుకు సిద్ధం కావాలని పిలుపునిస్తూ.. ఎక్స్‌లో పోస్ట్ చేశారు. ప్రస్తుతం ఇది రాజకీయవర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. మరి ఇంతకు ఈ ఉప ఎన్నికలు ఎక్కడ రాబోతున్నాయి.. అసలు ఇప్పుడు వీటి ప్రస్తావన ఎందుకు వచ్చిందంటే.. ఇందుకు కారణం ఎమ్మెల్యేల ఫిరాయింపుపై సుప్రీంకోర్టు గురువారం వెలువరించిన తీర్పు వల్ల. దీనిపై స్పందిస్తూ కేటీఆర్ ఇలా పోస్ట్ చేశారు. ఆ వివరాలు..తెలంగాణలో ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపు అంశంపై సుప్రంకోర్టు.. గురువారం నాడు కీలక తీర్పు వెల్లడించింది. ఎమ్మెల్యేల అనర్హతపై మూడు నెలల్లోగా నిర్ణయం తీసుకోవాలని తెలంగాణ అసెంబ్లీ స్పీకర్‌ను ఆదేశించింది. దీనిపై కేటీఆర్ స్పందిస్తూ.. చేసిన పోస్ట్ సంచలంగా మారింది. 'సత్యమేవ జయతే' అంటూ మొదలుపెట్టి.. సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును బీఆర్ఎస్ పార్టీ స్వాగతిస్తోందని కేటీఆర్ తెలిపారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడిన సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తికి కేటీఆర్ ధన్యవాదాలు తెలిపారు. 'రాహుల్ గాంధీ చెప్పే పాంచ్ న్యాయ సూత్రకు కట్టుబడి ఉండాల్సిన సమయం వచ్చేసింది. పార్టీ మారిన 10 మంది ఎమ్మెల్యేలు చట్టవిరుద్ధంగా ఈ పని చేశారని చెప్పడానికి దర్యాప్తు అవసరం లేదు. కష్ట సమయాల్లో మాతో నిలిచిన బీఆర్ఎస్ లీగల్ టీమ్‌కు ధన్యవాదాలు. పార్టీ ఫిరాయింపులు జరిగిన ఈ 10 నియోజకవర్గాల్లో ఉపఎన్నికకు 3 నెలల సమయం ఉంది. పార్టీ శ్రేణులు ఈ ఎలక్షన్‌కు రెడీగా ఉండాలి' అని పిలుపునిస్తూ కేటీఆర్ పోస్ట్ చేశారు.రెండు సంవత్సరాల క్రితం అనగా 2023 నవంబర్‌లో జరిగిన తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలిచి అధికారంలోకి వచ్చింది. ఆ తర్వాత కొద్ది రోజులకే బీఆర్ఎస్ పార్టీ గుర్తుపై గెలిచిన పది మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరిపై అనర్హత వేటు వేయాలని బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు కేపీ వివేకానందగౌడ్, పాడి కౌశిక్‌రెడ్డి, తెలంగాణ స్పీకర్‌కు పిటిషన్లు ఇచ్చారు. కానీ దీనిపై స్పీకర్ నిర్ణయం తీసుకోకపోవడంతో.. ముందు హైకోర్టు.. ఆ తర్వాత సుప్రీం కోర్టులో ప్రత్యేక లీవ్ పిటిషన్ వేశారు.ఈక్రమంలో దీనిపై విచారణ చేపట్టిన జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ అగస్టీన్ జార్జ్ మసిహ్ ధర్మాసనం గురువారం తీర్పు వెలువరించింది. ఫిరాయింపు పిటిషన్‌పై ఏళ్ల తరబడి నిర్ణయం తీసుకోకుండా పెండింగ్‌లో పెట్టడం సరికాదని తెలిపారు. దీనిపై నిర్ణయం తీసుకునేందుకు స్పీకర్‌కు 3 నెలల సమయం ఇచ్చారు.

# మహిళ వ్యాపారులకు బిజినెస్ నైపుణ్యాలపై శిక్షణ

**జయభేరి, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా :**

రాష్ట్ర ప్రభుత్వము మహిళల అభ్యున్నతి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని, మహిళలందరు ఇట్టి పథకాలను సద్వినియోగం చేసుకోని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని జిల్లా అదనపు కలెక్టర్ రాధిక గుప్తా తెలిపారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వీ హబ్ (Women Entrepreneurs Hub, Ministry of ITE&C, Govt. of Telangana) DRDA ఆధ్వర్యంలో జిల్లాలోని SHG మహిళలు, మహిళా పరిశ్రామికవేత్తలకు ర్యాంప్ (రైసింగ్ అండ్ యాక్సిలరేటింగ్ MSME పెర్ఫార్మెన్స్ స్కీమ్) ప్రోగ్రాం పైన అవగాహన కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ రాధిక గుప్తా ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహిళా పారిశ్రామికవేత్తలను ఉద్దేశించి అదనపు కలెక్టర్ రాధిక గుప్తా మాట్లాడుతూ.. మహిళలు ఆర్థికంగా బలోపేతం కావాలనే సంకల్పంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్వయం సహాయక మహిళలకు అధిక మొత్తం రుణాలను 35 శాతం సబ్సిడీతో పాటు అనేక సంక్షేమ పథకాలను అమలు పర్చుస్తుందని, మహిళలు అనేక రకాల వ్యాపారాలు చేస్తున్నారని, వ్యాపారంలో లాభాలను ఆర్జించడం సంతోషం కరమని తెలిపారు. మహిళలకు వ్యాపారంలో మార్కెటింగ్ చేయుటకు, రుణాల పొందుటలో ఎమైనా సమస్యలు వస్తే తమ దృష్టి తీసుకురావాలని ఆమె తెలిపారు.




ఈ ప్రోగ్రాంలో ఎంపికైన మహిళ వ్యాపారులకు బిజినెస్ నైపుణ్యాలపై శిక్షణ, ప్రొడక్ట్ డెవలప్మెంట్, మార్కెటింగ్ పై అవగాహన అందిస్తారు. నేటి ఆధునిక, సాంకేతి యుగంలో మహిళలు అన్నిరంగాల్లో రాణించడం అభినందనీయమని అన్నారు.

ఈ సందర్భంగా వీ హబ్ డైరెక్టర్ జాహిద్ షేక్ మాట్లాడుతూ.. వరల్డ్ బ్యాంక్ మరియు కేంద్ర ప్రభుత్వ మినిస్ట్రీ ఆఫ్ MSME ఆధ్వర్యంలో చేపడుతున్న ఈ ప్రోగ్రాం ద్వారా మహిళల ఆధ్వర్యంలో నడుస్తున్న వ్యాపారాలు/ సూక్ష్మ, చిన్న, మధ్యతరగతి (MSME) వ్యాపారస్తులకు సబ్సిడీ పై ఆర్థిక సహాయం అందనుంది. రెండు సంవత్సరాల పాటు కొనసాగనున్న ఈ ప్రోగ్రాంలో రాష్ట్ర వ్యాప్తంగా ఎంపికైన మహిళా పరిశ్రామికవేత్తలకు తమ బిజినెస్ అభివృద్ధిని వేగవంతం చేసుకొని వ్యక్తిగతంగా తమ ఆదాయాన్ని పెంచుకునే అవకాశం లభిస్తుందన్నారు. ఈ సంరద్భంగా వీ హబ్ అసోసియేట్ డైరెక్టర్ ఊహ మాట్లాడుతూ.. దీనిలో భాగంగా టెక్స్టైల్స్, ఫుడ్ మాన్యుఫాక్చరింగ్, హస్తకళలు వంటి రంగాల్లోని మహిళా వ్యాపారులకు బిజినెస్ నైపుణ్యాలపై శిక్షణ, ప్రొడక్ట్ డెవలప్మెంట్ & డైవర్సిఫికేషన్, బ్రాండింగ్ & మార్కెట్ యాక్సెస్, క్రెడిట్ లింకేజ్, ఎక్స్పర్ట్ మెంటరింగ్ మద్దతు అందనుందని అన్నారు. అనంతరం ఈ ప్రాధమిక శిక్షఖలో, ప్రోగ్రాం పైన అవగాహన కల్పించి సభ్యుల వారి నుంచి దరఖాస్తులు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో డీ.ఆర్.డీ.ఓ సాంబ శివరావు, పీడీ మెప్మ విజయ లక్ష్మీ, వీ హబ్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ సాయిరామ్, జిల్లా స్వయం సహాక సంఘాల అధ్యక్షులు అజయ లక్ష్మి, డిఆర్పి డిఎస్. అమర్సింగ్, జిల్లాలోని స్వయం సహాయక సంఘాల సభ్యులు, ఇతర అధికారులు తదితరులు, వీ హబ్ సభ్యులు పాల్గొన్నారు.





## గ్రామీణ ప్రతిభకు పట్టం

- తాటికొల్ వాసి శృజన్ గౌడ్‌కు సిల్వర్ మెడల్

**జయభేరి, దేవరకొండ :**

నల్గొండ జిల్లా యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఇటీవల నిర్వహించిన 6వ జిల్లా స్థాయి యోగాసన ఛాంపియన్షిప్‌లో తాటికొల్ గ్రామానికి చెందిన పీఎం శ్రీ కేంద్రియ విద్యాలయ 5వ తరగతి విద్యార్థి పోలగోని శృజన్ గౌడ్ సిల్వర్ మెడల్ సాధించి అద్భుత ప్రతిభ కనబరిచాడు. తెలంగాణ యోగా స్పోర్ట్స్ అసోసియేషన్ సహకారంతో, భారత ప్రభుత్వం యువజన వ్యవహారాలు క్రీడల మంత్రిత్వ శాఖచే గుర్తించబడిన ఇండియన్ ఒలింపిక్ అసోసియేషన్ అనుబంధ సంస్థగా నిర్వహించబడిన ఈ పోటీలు హార్ట్‌ఫుల్‌నెస్ ధ్యాన కేంద్రం, ఫణి విహార్, ఎల్ వి. పెట్రోల్ బంక్ వెనుక వైపు, హైదరాబాద్ రోడ్డు, నల్గొండలో జరిగాయి. పోలగోని సైదులు, ప్రియాంక దంపతుల కుమారుడైన శృజన్ గౌడ్, జిల్లా స్థాయిలో సిల్వర్ మెడల్ సాధించడం పట్ల కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులు హర్షం వ్యక్తం చేశారు. గ్రామీణ ప్రాంతమైన తాటికొల్ నుండి వచ్చి జిల్లా స్థాయిలో యోగాసన పోటీలలో పతకం సాధించడం అభినందనీయమని గ్రామస్తులు ప్రశంసించారు. ఈ విజయం గ్రామీణ ప్రాంత యువతకు స్ఫూర్తినిస్తుందని, యోగా పట్ల వారిలో ఆసక్తిని పెంచుతుందని పలువురు అభిప్రాయపడ్డారు. ఈ ఛాంపియన్‌షిప్‌లో విజేతలందరికీ నల్గొండ జిల్లా యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీ కోట సింహాద్రి, ఇతర ప్రముఖుల చేతుల మీదుగా పతకాలు, ప్రశంసాపత్రాలు అందజేశారు. యోగా ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యాన్ని పెంపొందించుకోవచ్చని ఈ సందర్భంగా వారు ఉద్ఘాటించారు.


6th NALGONDA DISTRICT LEVEL
YOGASANA SPORTS CHAMPIONSHIP - 2025
Affiliated To Telangana Yogasana Sports Association-TYSA
Affiliated to : YOGASANA BHARAT
Recognized By : Ministry of Yourth Affairs & Sports Govt. of India
Affiliated to : World Yogasana
(Associate Member : Indian Olympic Association)
Guinness World Record Holder Organisation
Merit Certificate
S/o / D/o / W/o Sri Saidulu
Age group (Sub. Jr. / Jr. / Sr. / Master) Boys / Girls / Men / Women has participated in
Event Sub Jr. at Heartfulness Dyana Kendram Phani Vihar, Hyderabad Road, Nalgonda on 31st July 2025.
Secured Place Second (Silver)
Sri Kota Simhadri, President, Nalgonda District
Sri Rayarabolna Sreenu, General Secretary, Nalgonda District
Sri Avudoddi Adukondalu, Treasurer, Nalgonda District

## బీసీ అభ్యర్థికే బీసీవై పార్టీ మద్దతు

**జయభేరి, హైదరాబాద్ :**

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బీసీ అభ్యర్థికి మద్దతు ఇస్తామని భారత చైతన్య యువజన పార్టీ అధ్యక్షులు రామచంద్ర యాదవ్ తెలిపారు .హైదరాబాద్ బంజరాహిల్స్ లో భారత చైతన్య యువజన పార్టీ కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు . గత 70 ఏళ్ళుగా బీసీలకు రాజకీయంగా అన్యాయం జరుగుతుందన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో తెలంగాణలో తమ పార్టీ అభ్యర్థులు పోటీ చేస్తారని రామచంద్రయాదవ్ చెప్పారు. బీసీలకు రాజకీయ సాధికారత కోసం తమ పార్టీ కృషి చేస్తుందని ..నైతికంగా ,రాజకీయంగా బీసీల పక్షాలన నిలబడతామన్నారు .

# లంబాడీలకు మంత్రి పదవి ఇవ్వాలని డిమాండ్

- మోహన్ నాయక్

**జయభేరి, కొండమల్లపల్లి :**

తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గంలో లంబాడీలకు మంత్రి పదవి కేటాయించాలన్న డిమాండ్ నేపథ్యంలో గిరిజన సంఘాల ఆందోళనలు తీవ్రతరమవుతున్నాయి. ఈ నేపథ్యంలో గాంధీ భవన్ ముట్టడి కార్యక్రమాన్ని అడ్డుకునేందుకు పోలీసులు ముందస్తు అరెస్టులకు పాల్పడిన విషయం వెలుగులోకి వచ్చింది. నల్గొండ జిల్లా గిరిజన సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి మోహన్ పవర్ ను మల్లెపల్లి పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు. మోహన్ పవర్ నేతృత్వంలో గిరిజన సంఘాలు గాంధీ భవన్ ముట్టడి నిర్వహించేందుకు ఏర్పాట్లు చేపట్టగా, దాన్ని అడ్డుకునేందుకు పోలీసులు అప్రమత్తమయ్యారు. లంబాడీ (బంజారా) కులం తెలంగాణలో షెడ్యూల్డ్ ట్రైబ్‌గా ఉన్నా, కాంగ్రెస్ ప్రభుత్వం మంత్రి పదవి ఇవ్వకుండా వివక్ష చూపుతోందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.



గత ప్రభుత్వాల్లో లంబాడీలకు మంత్రి పదవులు దక్కగా, ఇప్పుడు వారికి ఏ ప్రాతినిధ్యమూ లేకపోవడం తీవ్ర నిరసనలకు దారితీసింది. ఈ సందర్భంగా మోహన్ పవర్ మీడియాతో మాట్లాడుతూ, "అరెస్టులతో ఉద్యమం ఆపలేరు. మంత్రి పదవి ఇవ్వకపోతే, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో లంబాడీలు తమ సామర్థ్యం చూపించకుండా ఉండరు," అని హెచ్చరించారు. అలాగే, లంబాడీలను ఏనాడూ పట్టించుకోని ప్రభుత్వం ఇప్పుడు మోసపూరితంగా వెనకడుగు వేస్తోందని మండిపడ్డారు. ఇక రాష్ట్రవ్యాప్తంగా గిరిజన సంఘాలు నిరసనలు ప్రారంభించే అవకాశం కనిపిస్తోంది. ప్రభుత్వంపై ఒత్తిడి పెంచేందుకు అన్ని జిల్లాల్లో ఉద్యమాలు ప్రారంభించేందుకు సిద్ధమవుతున్నట్లు సమాచారం. లంబాడీలకు మంత్రి పదవి ఇవ్వాలన్న డిమాండ్, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వానికి పెద్ద చిక్కుగా మారే అవకాశముంది.

# రైతులను ఆదుకోవాలి

- పెండ్లిపాకుల రిజర్వాయర్ నుంచి నీటిని విడుదల చేయాలి
- బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నాట్ల సమయానికి రిజర్వాయర్ ద్వారా రైతులకు నీరు అందించడం జరిగింది
- రైతుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుంది
- బిఆర్ఎస్ పార్టీ కొండమల్లేపల్లి మండల అధ్యక్షులు రమావత్ దాస్రు నాయక్

**జయభేరి, కొండమల్లేపల్లి :**



పెండ్లిపాకుల రిజర్వాయర్ నుంచి నీటిని విడుదల చేయాలి అని బిఆర్ఎస్ పార్టీ కొండమల్లేపల్లి మండల అధ్యక్షులు రమావత్ దాస్రు నాయక్ అధికారులను కోరారు. గురువారం నీటిపారుదల శాఖ అధికారులకు బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పెండ్లిపాకుల రిజర్వాయర్ ద్వారా నీటిని విడుదల చేసి రైతులను ఆదుకోవాలి ఆయన కోరారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నాట్ల సమయానికి రిజర్వాయర్ ద్వారా రైతులకు నీరు అందించడం జరిగింది అని ఆయన గుర్తు చేశారు. రైతుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుంది అని ఆయన తెలిపారు. రైతులకు ప్రభుత్వం అండగా ఉండి ఆదుకోవాలని ఆయన కోరారు. పెండ్లిపాకుల రిజర్వాయర్ క్రింద పెండ్లిపాకుల, చింతకుంట్ల, చెన్నంనేనిపల్లి, రమావత్ తండా, ఫకీర్ పురం, దేశ్ మూకీకుంట, పిల్య తండా, వర్ధమనిగూడెం, అచ్చంపేట పట్టి, సింగ్య తండా గ్రామాల రైతు తూకం పోసుకొని నీటి విడుదల కోసం ఎదురుచూస్తున్నారు అని ఆయన తెలిపారు. తక్షణమే నీటిని విడుదల చేయాలని ఆయన డిమాండ్. లేనిచో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఎట్టెల్లి రాంబాబు, మండల బావోజీల సంఘం కార్యదర్శి నాను బావోజీ, అనిల్, తదితరులు పాల్గొన్నారు.

## MLA కావాలి అడ్డుకున్న గ్రామస్తులు

**జయభేరి, గుడిపల్లి :**

గుడిపల్లి మండల కేంద్రంలో ఎమ్మెల్యే ప్రోగ్రాం గుడిపల్లి మండలంలో ఎమ్మెల్యే కాన్వాయ్ లో వెళ్తున్న సందర్భంలో దేవరకొండ MLA బాలునాయక్ నీ గుడిపల్లి గ్రామ రైతులు అడ్డుకోవడం జరిగింది మా గ్రామానికి 7B కెనాల్ వాటర్ విడుదల చేయాలనీ MLA నీ నిలదీయడం జరిగింది సముద్రం లో నీళ్లు వృధా పోతున్న మాకు నీరు ఇవ్వకుండా మా



పంట పొలాలు ఎండిపోతున్నయిని వాళ్ళు MLA ఎదుట వాపోయారు నీళ్లు వదిలేదాకా MLA నీ కదలణియ్యం అని రైతులు రోడ్డు మీద బైటయించి నిరసన వ్యక్తం చేశారు.



## డ్రోన్ యంత్రం గురించి అవగాహన సదస్సు

**జయభేరి, తుర్కపల్లి, జూలై 31 :**

తుర్కపల్లి మండలం దత్తాయిపల్లి గ్రామంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో గురువారం డ్రోన్ యంత్రం గురించి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా డ్రోన్ ట్రైనర్ స్టీఫెన్ రైతులకు డ్రోన్ ఉపయోగం గురించి వాటితో లాభాల గురించి రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ యోగేష్ ,వ్యవసాయ విస్తారణ అధికారులు జెస్సి, తిరుమలరావు ,రైతులు రాజయ్య, ప్రభాకర్ రెడ్డి, సందీప్ శర్మ ,ప్రభాకర్, రైతులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే



**జయభేరి, తుర్కపల్లి, జూలై 31 :**

తుర్కపల్లి మండలం వాసాలమర్రి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు బెజ్జనమైన మణికంఠ పాముకాటుతో మరణించగా ఆయన పార్థివ దేహానికి ఆలేరు మాజీ ఎమ్మెల్యే, మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్రెడ్డి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మణికంఠ పాముకాటుతో చనిపోవడం చాలా బాధాకరమైన విషయమని మృతుని తండ్రి ఆర్టీసీ డ్రైవర్ బెజ్జనమైన సంజీవ ను ఓదార్చారు. గ్రామంలో మణికంఠ మరణించడంతో విషాద ఛాయలు అలుముకున్నాయి. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ పలుగుల నవీన్ కుమార్, మాజీ సర్పంచ్ పోగుల ఆంజనేయులు, నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఘనంగా రాష్ట్ర వాడపల్లి సేవా సంఘం అధ్యక్షుడి పుట్టినరోజు వేడుకలు



**జయభేరి, వెంకటాపురం, జులై 31 :**

తెలంగాణ రాష్ట్ర వాడబలిజ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు దర్ర దామోదర్ పుట్టిన రోజు వేడుకలను మండల పరిధిలోని విఆర్కే పురం గ్రామంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా బీసీ మర్రిగూడెం వాడబలిజ సేవా సంఘం యూత్ కమిటీ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంచి సాలువతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో గగ్గూరి రమేష్, బొల్లె వంశీ ,బంధ నాగేంద్ర,పానెం కిషోర్,గగ్గూరి సంతోష్, కుప్ప రాంచరణ్ తదితరులు పాల్గొన్నారు.

## ముమ్మర వాహన తనిఖీలు



**జయభేరి, వెంకటాపురం, జూలై 31 :**

వెంకటాపురం జూలై 28 నుండి ఆగస్టు 3 వరకు మావోయిస్టు వారోత్సవాలు జరుగుతున్న నేపథ్యంలో తెలంగాణ చతిస్గడ్ సరిహద్దు ప్రాంతమైన ములుగు జిల్లా వెంకటాపురం మండల పరిధిలోని నూగూరు గ్రామ సమీపంలో వెంకటాపురం ఎస్ఐ కొప్పుల తిరుపతిరావు సిఆర్పిఎఫ్ సిబ్బందితో ముమ్మరంగా వాహన తనిఖీలు చేపట్టారు.అటుగా వెళ్లే వాహనాలను క్షుణ్ణంగా పరిశీలించి ప్రయాణికుల బ్యాగులను సైతం తనిఖీ చేశారు. అనుమానిత వ్యక్తుల చిరునామాలను సేకరించినట్లు సమాచారం. మావోయిస్టులు ఏ క్షణమైనా ఘాతకానికి పాల్పడవచ్చని పోలీసులు ఏజెన్సీ ప్రాంతంలో రెడ్ అలెర్ట్ ప్రకటించారు. దీనిలో భాగంగానే ఏజెన్సీలో ముమ్మర తలిఖీలు చేపడుతున్నట్లు సమాచారం.ఈ తనిఖీలలో ప్రొహిబిషనరీ ఎస్సైలు సాయి కృష్ణ,తిరుపతిరెడ్డి,సివిల్ సిబ్బంది పాల్గొన్నారు.

## డంపింగ్ యార్డ్ అనుమతి నిలిపివేయాలి




**జయభేరి, దేవరకొండ :**

డంపింగ్ యార్డ్ అనుమతి నిలిపియాలని కోరుతూ RDO కార్యాలయం లో గిరిజా నగర్ తండా గ్రామపంచాయతీ గ్రామా ప్రజలతో కలిసి వినతి పత్రం అందజేయడం జరిగింది.

# విద్యార్థులు మంచిగా చదివి లక్ష్యాలను సాధించాలి

✍ జయభేరి, చర్ల, జులై 31 :




ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు బాగా చదివి ఉన్నత శాఖరాలను చేరుకోవాలని చర్ల కు చెందిన న్యాయవాది పరిటాల సంతోష్ కుమార్ విద్యార్థులకు మార్గ నిర్దేశం చేశారు. గురువారం చర్ల మండలం లింగాపురం పాడు ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు సంతోష్ కుమార్ మిత్ర బృందం తరఫున నోట్ బుక్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా మండల విద్యాశాఖ అధికారి పరిటాల రమణ, మార్కెట్ కమిటీ చైర్మన్ ఇర్ప శ్రీనివాసరావులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో పాఠశాలలోని 50 మంది విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న అతిథులు మాట్లాడుతూ తాను విద్యనభ్యసించిన పాఠశాలకు తన వంతు సేవలందించాలనే తపనతో ఇతోధికంగా వితరణను అందించిన సంతోష్ కుమార్ అభినందనీయుడని అన్నారు.
న్యాయవాదిగా పనిచేస్తూ తన మిత్ర బృందం సహకారంతో మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు పుస్తకాలు, బ్యాగులు చెప్పులు తదితర వస్తువులను అందిస్తున్న సంతోష్ కుమార్ మరెందరికో స్ఫూర్తి దాయకమని అన్నారు. దాత సంతోష్ కుమార్ మాట్లాడుతూ తాను ఒకటో తరగతి నుండి ఏడవ తరగతి వరకు ఈ పాఠశాల లోనే చదువుకున్నానని ,ఈ పాఠశాలలో గురువులు నేర్పిన విద్యాబుద్ధులు క్రమశిక్షణ వల్లనే న్యాయవాదిగా సమాజంలో గౌరవ మర్యాదలు పొందుతున్నానని అన్నారు. తనతో పాటు చదువుకున్న మిత్రులందరూ కలసి లింగాపురం పాడు ప్రాథమికోన్నత పాఠశాలను దత్తత తీసుకుంటున్నామని ప్రకటించారు. పాఠశాలకు సంబంధించిన ఏ అవసరాలైనా తమ శక్తి మేర తీరుస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు బండారు రామకృష్ణ, విశ్రాంత ఉపాధ్యాయులు బివిఎస్ఎల్ నరసింహారావు, గ్రామ పెద్దలు సాధం లోకనాథం, సాధం దామోదర బాబు, వనవాసి కళ్యాణ పరిషత్ బాధ్యులు పెద్దాడ ఆశాలత, కాకర్ల సత్యేంద్ర కుమార్, ఏ ఏ టి సి చైర్మన్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు బెండ బోయిన సర్వేశ్వరరావు, ఉపాధ్యాయులు పున్నం వెంకటరమణ, చిడెం హిమగిరి బాబు, తుర్రం జలంధర్, శ్రీలక్ష్మి,గౌతమి తదితరులు పాల్గొన్నారు.



## అరెస్టులతో ఉద్యమాల్ని ఆపలేరు

■ గిరిజన యువనేత ఆకాష్ నాయక్

✍ జయభేరి, షాద్ నగర్, జులై 31 :

రాష్ట్ర మంత్రివర్గంలో లంబాడీ సామాజిక వర్గానికి న్యాయం జరగాలని, వారికి మంత్రి పదవిని కల్పించాలని డిమాండ్ చేస్తూ... గిరిజన సంఘాలు గాంధీభవన్ ముట్టడికి పిలుపునిచ్చింది. అదే సమయంలో రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల నిర్వహించిన కుల గణనలో లంబాడీల జనాభా వివరాలను బహిర్గతం చేయాలని గిరిజనులు డిమాండ్ చేశారు.ఈ ఉద్యమానికి ముందస్తు చర్యగా, గిరిజన యువ నేత ఆకాష్ నాయకుడిని జిల్లేడు చౌదరి గూడెం పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా మీడియాతో ఆకాష్ నాయక్ మాట్లాడుతూ...ప్రజాస్వామ్యంలో నిరసనలు, ఉద్యమాలు హక్కుగా ఉంటే ముందస్తు అరెస్టులు ఎలా న్యాయసమ్మతమవుతాయి. ఇది ప్రజాస్వామ్యంపై నెరపుదెబ్బ అని ప్రభుత్వానికి ప్రజల డిమాండ్ల పట్ల గౌరవం ఉండాలి. లంబాడీలకు రాజకీయంగా న్యాయం జరగాలి అని సామాజిక న్యాయం మాటల్లో కాదు కుర్చీల రూపంలో కనిపించాలంటూ హితవు పలికారు.అంతేకాకుండా, రాష్ట్రంలో వంచిత వర్గాలకు గళం ఇచ్చే గిరిజన ఉద్యమాన్ని ఎవ్వరూ ఆపలేరని స్పష్టం గాంధీభవన్ ముట్టడి శాంతియుతంగా జరుగుతుందని, ప్రభుత్వ మద్దతు లేకున్నా గిరిజనుల హక్కుల సాధన కోసం ప్రజా పోరాటం చేస్తామని పేర్కొన్నారు.

## ట్రాక్టర్ యజమానులతో సమావేశం




✍ జయభేరి, డిండి :

తహసీల్దార్ కార్యాలయం లో ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి ఉచిత ఇసుక విధానం పై కందుకూరు, వావిలుకోల్, దాసరినెమాలిపూర్ గ్రామాలకు సంబందించిన ట్రాక్టర్ యజమానులతో SHO బాలకృష్ణ యుక్తం గా సమావేశం నిర్వహించడం జరిగింది.ఇందిరమ్మ ఇండ్ల పథకంలో భాగంగా రవాణా చేయుచున్న ట్రాక్టర్ యజమానులు ఎటువంటి అవకతవకలకు పాల్పడకుండా జాగ్రత్తగా ఉండాలి అని లబ్దిదారుల వద్ద అధిక డబ్బులు వసూలు చేయకుండా ఇసుక రవాణా చేయాలి అని తెలియజేయడం జరిగింది.

## కూలీలు కాదు.. పొలం బాట పట్టిన ప్రభుత్వ పాఠశాల చిన్నారులు



✍ జయభేరి, గజ్వేల్, జూలై 31 :

చిన్నారులు వన్దే కిసాన్ ప్రాజెక్ట్ వర్క్ (ఫీల్డ్ ట్రిప్) లో భాగంగా సిద్దిపేట జిల్లా వర్గల్ మండలం, తునికి ఖల్సా ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు పొలంబాట పట్టారు. నిత్యం పుస్తకాలతో పోటీపడుతూ, హోం వర్క్ చేస్తూ, పరీక్షలు రాస్తూ ఉన్న విద్యార్థులకు వ్యవసాయ ప్రాధాన్యత, ఆహార భద్రత, రైతులను ఎలా గౌరవించాలి, మనం తినే ఆహారం ఎక్కడి నుండి వస్తుందో, రైతులు ఎంత కష్టపడితే మనం కడుపునిండా తింటున్నామో! తెలియజేయడానికి నేరుగా ఆ విద్యార్థులు రైతుల పొలంలోకి దిగినారు. నాటు వేసి రైతుల యొక్క అనుభవాలు రైతుల కష్టాలు, పంటల పండే తీరు, ఆహార ధాన్యాల అవసరం దాని విలువలు తెలుసుకోవడానికి ఆ పాఠశాల చిన్నారులు రైతులతో మాట్లాడి రైతులు కష్టపడుతున్న తీరును ప్రత్యక్షంగా చూసి వారి కష్టాలను వారితోనే మాట్లాడించి గొప్ప అనుభూతిని పొందిన విద్యార్థులు. భవిష్యత్తులో వ్యవసాయని కాపాడుకోవాల్సిన బాధ్యత గురించి పాఠశాల ఉపాధ్యాయులు పిల్లలకు వివరించడమే కాకుండా ఆ పంట పొలంలోనే నేటి నుంచి ఎట్టి పరిస్థితుల్లోనూ ఆహారాన్ని వృధా చేయమని, రైతులను గౌరవించాలని రైతును కాపాడుకుందామని విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేపించారు. ఈ గొప్ప అనుభూతిని విద్యార్థులు మర్చిపోలేమని విద్యార్థులు అన్నారు.

## ఎంబీబీఎస్ విద్యార్థిని చదువుకి బాసటగా ఉప్పల్ ఎమ్మెల్యే




✍ జయభేరి, ఉప్పల్ :

సినీ నిర్మాత, ఫిల్మ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మెన్ దిల్ రాజు చేతుల మీదుగా చెక్కు అందజేసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి. బొల్లి ఆశాజ్యోతి D/O మణికుమార్ భాస్కర మెడికల్ కాలేజ్ లో ఎంబిబిఎస్ చదువుతున్న విద్యార్థికి ఫీజు కట్టలేక ఇబ్బంది పడుతున్న విషయం తెలుసుకున్న ఉప్పల్ శాసనసభ్యుడు బండారు లక్ష్మారెడ్డి తన స్వంత నిధులతో BLR చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఎంబీబీఎస్ కి అయ్యే ఫీజు 40 వేల రూపాయల చెక్కు నీ నాచారం లో సినీ నిర్మాత దిల్ రాజు చేతుల మీదుగా అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని ఎవరైనా ఎంబీబీఎస్ సీటు సాధిస్తే ఫీజు మొత్తం తానే చెల్లిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో BRS పార్టీ గ్రేటర్ నాయకులు సాయి జెన్ శేఖర్ BRS పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి నియోజకవర్గ నాయకుల సమావేశం

✍ జయభేరి, దేవరకొండ :




భారతీయ జనతా పార్టీ దేవరకొండ నియోజకవర్గ కార్యాలయంలో అసెంబ్లీ కన్వీనర్ AT. కృష్ణ ఆధ్వర్యంలో స్థానిక సంస్థల ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ ఎంపీ నల్లగొండ జిల్లా ఎన్నికల ప్రబారి బూర నర్సయ్య గౌడ్, జిల్లా అధ్యక్షులు నాద వర్షిత్ రెడ్డి , సైదిరెడ్డి , ఎన్నికల ఇంచార్జ్ వీరెల్లిచంద్రశేఖర్ మాట్లాడుతూ.. మండలం లో గ్రామాలలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో బిజెపి పార్టీ అభ్యర్థులు ప్రతి గ్రామంలో కాషాయ జెండా ఎగర వేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఎప్పుడు ఎన్నికలు వచ్చినా ప్రజలంతా బిజెపి పార్టీ వైపు మొగ్గు చూపుతున్నారని అన్నారు.ప్రతి గ్రామములో రాష్ట్ర జిల్లా మండల నాయకులు బూత్ అధ్యక్షులు ప్రతి ఒక్కరూ స్థానిక ఎన్నికల లో ప్రతి గ్రామంలో ఎంపీటీసీ స్థానాలు సిద్ధంగా ఉండాలని కార్యకర్తలు నాయకులకు కోరారు భారత ప్రభుత్వము గత 11 సంవత్సరాల నుంచి మన దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో అభివృద్ధిలో ముందుకు వెళ్తుంది అన్నారు.
ప్రతి గ్రామములోని కేంద్ర ప్రభుత్వ పథకాలు గురించి తెలియపరచాలని కార్యకర్తలను కోరారు అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వము చెప్పిన హామీలు ప్రజలకు అన్యాయం చేసిందని గత ప్రభుత్వంతో పాటు కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల కుప్పలు పాలు చేస్తున్న ఈ యొక్క పాలకులను బుద్ధి చెప్పేలాగా ప్రజలు అందరూ ఈసారి స్థానిక ఎలక్షన్లు భారతీయ జనతా పార్టీని గెలిపించాలని ప్రజలను కోరారు కేంద్రం నుండి వచ్చిన గ్రామ పంచాయతీలోని అభివృద్ధి చేస్తున్న ఏకైక ప్రభుత్వం భారత ప్రభుత్వం అది నరేంద్ర మోడీ యొక్క ఆధ్వర్యంలోనే ఈరోజు గ్రామాలలో అనేక సంక్షేమ పథకాలు అందేలాగా చేస్తున్న ప్రభుత్వం బిజెపి కాబట్టి ఈసారి బిజెపి నీ అత్యధిక మెజారిటీతో గెలిపించాలని వారన్నారు ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కర్నాటి సురేష్, బిజెపి సీనియర్ నాయకులు నక్క వెంకటేష్ యాదవ్ ,బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి చెనమోని రాములు, జిల్లా ఉపాధ్యక్షులు వానం నరేందర్ రెడ్డి, ఎస్టీ మోర్చ రాష్ట్ర నాయకులు వినోద్ రాథోడ్, ఎస్సీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు అంకురి నరసింహ, వివిధ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శిలు, వివిధ మోర్చాల రాష్ట్ర జిల్లా నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



## 13 ఏళ్ల బాలికకు 40 ఏళ్ల వ్యక్తితో వివాహం

✍ జయభేరి, రంగారెడ్డి:

పదమూడేళ్ల ఏళ్ల బాలికకు 40 ఏళ్ల వ్యక్తితో వివాహం జరిగింది. రంగారెడ్డి జిల్లా నందిగామ మండల కేంద్రంలో ఘటన జరిగింది. ఎనిమిదో తరగతి చదువుతున్న ళ్ల బాలికకు చేవెళ్ల మండలం కందివాడకు చెందిన శ్రీనివాస్ గౌడ్(40)తో మే 28న బాల్య వివాహం జరిగింది. బాలికకు అత్తగారింటికి వెళ్లేందుకు ఇష్టం లేకపోవడంతో ఉపాధ్యాయులకు సమాచారం అందించింది. ఉపాధ్యాయులు తహసీల్దార్ రాజేశ్వర్, ఇన్స్పెక్టర్ ప్రసాద్లకు సమాచారం ఇవ్వడంతో అధికారులు రంగంలోకి దిగారు. బాలికకు వివాహం చేసిన తల్లి స్రవంతితో పాటు వరుడు శ్రీనివాస్ గౌడ్, పురోహితుడు ఆంజనేయులు, సంబంధం చూసిన వ్యక్తి పెంటయ్యపై కేసు నమోదు చేసారు. బాలికను సఖి సెంటర్కు తరలించారు.

## అక్రమ అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నాం

✍ జయభేరి, తుర్కపల్లి, జూలై 31:




అక్రమ అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నట్లు లంబడి హక్కుల పోరాట సమితి జిల్లా నాయకుడు దిరవత్ రమేష్ నాయక్ అన్నారు. గురువారం చలో గాంధీ భవన్ ముట్టడిలో భాగంగా ముందస్తు అరెస్టు చేసి తుర్కపల్లి పోలీస్ స్టేషన్కు తరలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లంబడి హక్కుల పోరాట సమితి, గిరిజన విద్యార్థి సంఘం జిల్లా కమిటీ నాయకులు చలో గాంధీభవన్ వెళ్లకుండా, తమ హక్కులను పరిష్కరించే ఉద్యమాలను అణిచివేయాలని ముందస్తు అరెస్టు అరెస్టు చేయడాన్ని ఖండిస్తున్నట్టు తెలిపారు.
ప్రతి జిల్లా కేంద్రంలో బంజారా భవన్ నిర్మించాలని అన్నారు. ప్రతి లంబడి తండాలో సేవాలాల్ మహారాజ్ గుడి నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని, పూజారులకు జీతం ఇవ్వాలని అన్నారు. గిరిజన గురుకులాల్లో సొంతభవనాలు నిర్మించాలని, ఏకలవ్య మోడల్ స్కూల్లో కో ఎడ్యుకేషన్ విధానాన్ని రద్దు చేయాలని, నార్త్ ఇండియన్ ఉద్యోగులను వెనక్కు పంపాలని అన్నారు. అరెస్ట్ అయిన వారిలో ధరావత్ ప్రవీణ్ నాయక్ భూక్య శేఖర్ నాయక్ ,ధరావత్ సముందర్ నాయక్, భూక్య శ్రీకాంత్ నాయక్, దిరావత్ అనిల్ నాయక్ ,భూక్య ప్రకాష్ నాయక్ ,వాంకుడోత్ మహేందర్, గుగులోతు రాజు, భూక్య నవీన్ ,సైదులు ,రాజు, సురేష్, చింటూ, రాజేష్, సజ్జన్, నాగేష్ ,అనిల్, ఉన్నారు

## ఆర్టీవో లేని ఉప్పల్ ఆర్టీఏ ఆఫీస్

■ సరైన సమయానికి రాని అధికారులు
■ ట్రాన్స్ పోర్ట్ షీట్ లో ఆలసత్వం
■ అధికారులకు చేతి వాటం లేదని పనుల్లో జాప్యం

✍ జయభేరి, ఉప్పల్ :




మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో ఉప్పల్ ఆర్టీఏ ఆఫీసులో ట్రాన్స్ పోర్ట్ నాన్ ట్రాన్స్పోర్ట్ పనుల్లో జాప్యం జరుగుతుందని వాహనదారులు వాపోతున్నారు. ఆర్టీఏ అధికారల అలసత్వం వల్ల ట్రాన్స్పోర్ట్ వాహనాలు రోడ్లమీద తిరగడం సమస్యగా మారిందని రోడ్ల మీదికి ప్రయాణం చేస్తే ట్రాఫిక్ అధికారులు చాలను విధిస్తున్నారని వాపోతున్నారు. కొంతమంది వాహనదారులు అధికారులను ప్రశ్నించగా మా ఆఫీసులో ఆర్టీవో లేడు..ఇన్చార్జి ఆర్టీవో గా మేడ్చల్ డిటిఓను రఘు నందన్ గౌడ్ నియమించారని.. అందువల్ల పనిలో జాప్యం జరుగుతుందని అన్నారు అని తెలుస్తుంది. ప్రభుత్వ ఆఫీసులో ప్రైవేట్ ఆఫీసుల్లాగా గేట్లు బంద్ చేసుకొని లోపలికి వెళ్ళొద్దని ఆంక్షలు విధిస్తున్నారు. గత జూన్ మాసంలో ఏసీబి అధికారులు సోదాలు చేయడం వల్ల అధికారులకు చేతి వాటం లేదని పనుల్లో జాప్యం జరుగుతుందని కూడా తెలుస్తుంది. వాహనదారుని డ్రైవింగ్ టెస్ట్ అయిపోయిన రోజు కాని, మరుసటి మరుసటి రోజు కానీ డ్రైవింగ్ లైసెన్స్, వాహన రికార్డు సర్టిఫికెట్ (ఆర్ సి) పోస్టులో పంపించాల్సి ఉంటుంది. కానీ ఏ రోజు పనులు ఆరోజు పూర్తి కాకుండా పనుల్లో జాప్యం జరుగుతుందని తెలుస్తుంది. ఇప్పటికైనా ప్రభుత్వం ఉప్పల్ ఆర్టీఏ ఆఫీస్ మీద దృష్టి పెట్టి ఆర్టీఏ అధికారిని నియమించాలని ప్రజా పాలనలో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని.. ప్రజలను ఇబ్బందులు గురి చేయకుండా తక్షణమే ప్రజా సమస్యల పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.

## చిత్స్వరూప!


ఆ.వె. బుద్ధి సూక్ష్మ మైన శుద్ధముగా నుండి
మనసు లయము జెందు మర్మమిదియె
మూడు గుణము లందు ముఖ్యము
సత్వము
చేరి కొలుతు నిన్ను చిత్స్వరూప!

ఆ.వె. పరమ శాంతి నొసగు పరమాత్మ చింతన
చేయు చుండ నెపుడు చిత్తమందు
శ్రేయ మదియె గూర్చు చింతలు లేకుండ
చేరి కొలుతు నిన్ను చిత్స్వరూప!

ఆ.వె. శాస్త్ర విహితములగు సత్కర్మలను జేసి
సంతసమ్ము గాను సాగు చుండ
మనసు శాంత మగును మనుగడ
సుఖమౌను
చేరి కొలుతు నిన్ను చిత్స్వరూప!

ఆ.వె. బ్రహ్మ చక్ర మగును బ్రహ్మాండ మంతయు
దేవుడున్న మరియు జీవులున్న
శాశ్వతంబు అన్న సత్యము గనవలె
చేరి కొలుతు నిన్ను చిత్స్వరూప!

తే.గీ. శ్రేయమును అలౌకికముగా, ప్రేయమేమొ
లౌకికముగను తెలిసి ఈ లోకమందు
బ్రతుకు పయనము సాగనీ బాగుగాను
చేరి కొలుతును నిన్ను నే చిత్స్వరూప!



✍ జక్కని వేంకటరాజం
సిరిసిల్ల. 94400 21734

# హైకోర్టుకు లూలుమాల్ కు భూమి కేటాయింపు అంశం




జయభేరి, అమరావతి, జూలై 31

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి లులు మాల్ భూ కేటాయింపు వ్యవహారం చిక్కులు తెచ్చిపెట్టింది. విశాఖ, విజయవాడల్లో భూ కేటాయింపు జీవోను సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్‌ను హైకోర్టు విచారణకు స్వీకరించింది. గతంలో కేటాయింపు రద్దు చేసి, మళ్ళీ బిడ్లు లేకుండానే కేటాయించారని పిటిషనర్ కోర్టుకు తెలిపారు.

విజయవాడలోనూ భూ కేటాయింపునకు ప్రభుత్వం అంగీకరించడంపై సవరణ పిటిషన్ దాఖలుకు కోర్టు అనుమతించింది.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి లులు మాల్ విషయంలో తలనొప్పులు మొదలయ్యాయి. లులు సంస్థకు విశాఖపట్నం, విజయవాడలలో భూమి కేటాయింపుపై ప్రభుత్వం ఇచ్చిన జీవోను సవాలు చేస్తూ దాఖలైన పిల్‌పై హైకోర్టు బుధవారం విచారణ జరిపింది. ఈ పిల్‌లో మార్పులు చేయడానికి పిటిషనర్‌కు సీజే జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకుర్, జస్టిస్ చీమలపాటి రవితో కూడిన ధర్మాసనం వెసులుబాటు కల్పించింది. విచారణను వారం రోజులకు వాయిదా వేసింది.విశాఖపట్నంలో లులు గ్రూప్‌నకు 13.83 ఎకరాల భూమిని నామమాత్రపు ధరకు కేటాయించడంపై లాయర్ పాక సత్యనారాయణ ఈ పిల్‌ను దాఖలు చేశారు.. హైకోర్టులో వాదనలు జరిగాయి. గతంలోనూ లులు గ్రూప్‌నకు భూమి కేటాయించి రద్దు చేశారని.. మళ్ళీ బిడ్‌లు లేకుండానే కేటాయిస్తున్నారని న్యాయవాది అశోక్‌రామ్ కోర్టుకు తెలిపారు. లులు సంస్థకు 2018లో బిడ్డింగ్ ద్వారా భూమిని కేటాయించారని..

అయితే, 2019 నవంబర్ 8న అప్పటి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఆ కేటాయింపును రద్దు చేసిందన్నారు. ఆ తర్వాత బిడ్లు ఆహ్వానించకుండా, సీఆర్‌జెడ్ నిబంధనలను ఉల్లంఘించి, సంస్థ చైర్మన్ లేఖ రాశారనే కారణంతో.. ఆయన చేసిన ప్రతిపాదనల మేరకు తిరిగి అదే సంస్థకు భూమిని కేటాయించారని వివరించారు. విజయవాడలో కూడా భూ కేటాయింపునకు ప్రభుత్వం అంగీకరించిందని.. దీనిపై సవరణ పిటిషన్ వేయడానికి అనుమతి కోరగా ధర్మాసనం అంగీకరించింది.విశాఖపట్నం, విజయవాడ నగరాల్లో లులు మాల్స్ ఏర్పాటుకు ప్రభుత్వం నాలుగు రోజుల క్రితం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. లులు సంస్థకు భూములు కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. విశాఖలో బీచ్ రోడ్డులోని హార్బర్ పార్క్‌లో 13.74 ఎకరాల భూమిని 99 ఏళ్ల లీజుకు కేటాయించారు. ఇక్కడ లులు ఇంటర్నేషనల్ షాపింగ్ మాల్స్ ప్రైవేటు లిమిటెడ్ మెగా షాపింగ్ మాల్‌ను ఏర్పాటు చేయనుంది. విశాఖలో 13.5 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఈ మాల్‌ను నిర్మిస్తారు. ఇందులో లులు సూపర్ మార్కెట్, లులు కనెక్ట్, లులు ఫ్యాషన్, ఫ్యామిలీ ఎంటర్‌టైన్‌మెంట్ సెంటర్ వంటివి ఉంటాయి.

ఈ ప్రాజెక్టును ప్రత్యేక కేటగిరీగా పరిగణిస్తూ మూడేళ్ల లీజు మాఫీని ప్రభుత్వం వర్తింపజేసింది. ఈ భూమి ధరను రాష్ట్ర పర్యాటక భూముల కేటాయింపు విధానం 202429 ప్రకారం నిర్ణయిస్తారని ప్రభుత్వం ఉత్తర్వుల్లో పేర్కొంది. ఈ భూమికి సంబంధించిన కోర్టు కేసులను పరిష్కరించడానికి APIIC, రెవెన్యూ శాఖ చర్యలు తీసుకోవాలని ఆదేశించింది. విజయవాడలో లులు మాల్ కోసం 4.15 ఎకరాల భూమిని లీజుకు ఇవ్వడానికి ప్రభుత్వం సూత్రప్రాయంగా అంగీకరించింది. మాల్ నిర్మాణం కోసం ఆర్టీసీ నిర్మాణాలను వేరే చోటుకు తరలించాలని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్‌కు ఆదేశాలు జారీ అయ్యాయి. 2.23 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఈ మాల్‌ను ఏర్పాటు చేయనున్నారు. ప్రత్యామ్నాయంగా ఆర్టీసీకి భూమిని ఇచ్చి, ప్రాజెక్టు స్థలాన్ని పర్యాటక శాఖకు అప్పగించాలని ప్రభుత్వం స్పష్టం చేసింది. పరిశ్రమలు, వాణిజ్య శాఖ, ఏపీఐఐసీ ఈ రెండు ప్రాజెక్టులను త్వరగా పూర్తి చేయడానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించింది.



మన దేశ సేవలో కెప్టెన్ వీర రాజారెడ్డి చేసిన అత్యున్నత త్యాగాన్ని స్మరించుకుంటూ హబ్సిగూడ ఆయన విగ్రహానికి నివాళులు అర్పించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు, BRS పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

జయభేరి, ఉప్పల్

## ఓదెల మల్లన్న ఆలయ అభివృద్ధికి కృషి

జయభేరి, పెద్దపల్లి:

జిల్లాలో ప్రముఖ పుణ్య క్షేత్ర మైన ఓదెల మల్లన్న ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణా రావు అన్నారు. గురువారం ఓదెల మండల కేంద్రంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆలయానికి నూతన పాలకవర్గాన్ని నియమించింది. పాలకవర్గ సభ్యులను ఎలిగేడు మండలం శివపల్లి గ్రామంలోని తన నివాసంలో ఆలయ చైర్మన్ చీకట్ల మొండయ్య, నూతన పాలకవర్గాన్ని ఘనంగా సన్మానించిన తదుపరి పాలకవర్గం సభ్యులను అభినందిస్తూ శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లాకు ప్రసిద్ధి చెందిన ఓదెల మల్లన్న ఆలయం రాష్ట్రంలోని ప్రముఖ పుణ్యక్షేత్రాల్లో ఒకటిగా నిలుస్తోందని చెప్పారు. ఆలయాన్ని మరింత అభివృద్ధి చేసి భక్తులకు మెరుగైన సౌకర్యాలను కల్పించడమే ధ్యేయంగా పనిచేస్తామన్నారు. పాలకవర్గ సభ్యులు సేవా భా వంతో పనిచేస్తూ ఆధ్యాత్మికత ను పెంపొందించేందుకు పాటుపడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆలయ పాలకవర్గ సభ్యులతో పాటు ఓదెల, సుల్తానాబాద్ మండలాలకు చెందిన ప్రజా ప్రతినిధులు,సీనియర్ కాంగ్రెస్ పార్టీ లీడర్లు, కార్యకర్తలు, జిల్లా పద్మశాలి సేవ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## ఫార్మా సిటీ సర్వే

జయభేరి, యాచారం:

రంగారెడ్డి జిల్లా యాచారం మండలం మేడిపల్లి గ్రామం 2500ఎకరాల భూమి ఫార్మాసిటి కొరకు సర్వే చేస్తున్న అధికారులను నాలుగు గ్రామల రైతులు అడ్డుకున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత పార్మను రద్దు చేసి తిరిగి రైతుల భూములు రైతులకు ఇస్తానన్ని హామీ ఇచ్చి ఇప్పుడు మా భూముల్లో పోలీస్ బలగాలను తీసుకొచ్చి సర్వేలు ఏలా చేస్తారని కోర్టులో స్టే ఉంది. ఏలాంటి సర్వేలు చేయద్దంటూ ఆర్డీఓకు మేడిపల్లి, కుర్మిద్ద, నానాక్ నగర్, తాటిపర్తి గ్రామల రైతులు వినతి పత్రం అందజేసారు.




- బీసి రిజర్వేషన్లు.. ఓవర్ టూ ఢిల్లీ

జయభేరి, హైదరాబాద్, జూలై 31:

రేపటి స్థానిక సంస్థల ఎన్నికలను ప్రభావితం చేసే బీసీ రిజర్వేషన్ పైనే అందరి దృష్టి కేంద్రీకరించబడి ఉంది. ఈ విషయంలో ఏ పార్టీ ఏవిధంగా స్పందిస్తున్నారు అనే విషయాలపై బీసీ వర్గాలు సునిశితంగా పరిశీలిస్తున్నారు. అయితే ప్రస్తుతం బీసీ రిజర్వేషన్లకు సంబంధించి ఏవిధంగా స్పందించాలని విషయంలో కొన్ని రాజకీయ పక్షాలు ఇంకా మల్లగుల్లపడుతున్నాయి. తెలంగాణ అసెంబ్లీ లో బీసీ రిజర్వేషన్ బిల్లు ఆమోదించిన కాంగ్రెస్ ప్రభుత్వం, రాష్ట్రపతి ఆమోదానికి పంపింది. అయితే ఈ విషయంలో బిల్లుకు కేంద్ర ప్రభుత్వంలో ఉన్న బీజేపీ అనుకూలంగా లేనట్లు కనిపిస్తున్న తరుణంలో రాష్ట్రపతి ఆమోదముద్రకు సమయం పడే అవకాశముంది. దీంతో ప్రత్యేకంగా రాష్ట్రప్రభుత్వం ఆర్డినెన్స్ జారీచేసి గవర్నర్‌కు పంపి తమ చిత్తశుద్ధి చాటుకున్నారు. అయితే బీసీ రిజర్వేషన్ల కు వ్యతిరేకం కాదని ఒకవైపు ప్రకటిస్తూనే, మరోవైపు ఈబీసీ రిజర్వేషన్ల బిల్లులో ముస్లింలకు రిజర్వేషన్ కల్పించినందుకు బీజేపీ అడ్డుతుగులున్నట్లు స్పష్టమౌతుంది. అయితే ఈ బిల్లు విషయంలో బిఆర్ఎస్ పార్టీ మాత్రం ఇంకా డైలమాలో ఉన్నట్లు కనిపిస్తోంది. ఎలాగైనా బీజేపీ ఈ బిల్లు సమర్ధించదని తెలిసి కూడా కాంగ్రెస్ బిల్లు ప్రవేశపెట్టిందని, ఆ పార్టీకి రిజర్వేషన్లు ఇవ్వాలనే చిత్తశుద్ధి లేదని బీఆర్ఎస్ అధినాయకులు విమర్శలకు పరిమితమయ్యారు.అయితే కేసీఆర్ కూతురు కవితక్క మాత్రం ఈ బిల్లును స్వాగతిస్తూ, సంబరాలు చేసుకోవడంతో తన రాజకీయ పరిణతిని ప్రదర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం తన విధిని తాను నిర్వర్తించిందని, బిల్లు ను సమర్ధిస్తూ ప్రకటన చేయడంలో తప్పేమీ లేదని ఆమె తన వైఖరి స్పష్టం చేశారు. ఏదీ ఏమైనా బీసీలకు మద్దతుగా బిల్లు ఆమోదిస్తే దాన్ని వ్యతిరేకించడం వారి నుంచి పార్టీ దూరం కావడమేనని ఆమె భావించినట్లున్నారు. అందుకే ఎలాంటి భేషజాలు లేకుండా సమర్ధించారు. ఎలాగోలా ఈ అవకాశం వచ్చినా అందిపుచ్చుకోవడం తెలుసుకున్న కవిత, ఈ విషయంలో పార్టీ తీసుకున్న స్టాండ్ కు వ్యతిరేకంగా స్పష్టమైన ప్రకటన చేస్తూ కేటీఆర్ కన్నా తనకు రాజకీయాలపై ఎక్కువ అవగాహన ఉందని మరోసారి చాటి చెప్పారు.కానీ ఈ విషయంలో బిఆర్ఎస్ మాత్రం ఏవిధంగా స్పందించాలని మీమాంసలో కొట్టుమిట్టాడుతునే ఉన్నారు.అయితే స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తున్న ఈ తరుణంలో రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం



ముందుచూపుగా మరో అడుగు ముందుకు వేసేందుకు సిద్ధమైంది. బిల్లు రాష్ట్రపతి ఆమోదం పొందేందుకు కొంత సమయం పట్టినా, ఆర్డినెన్స్‌కు గవర్నర్ ఆమోదముద్ర వేసేందుకు తాత్సారం చేసినా తమ పార్టీ మాత్రం వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం కు అనుగుణంగా బీసీ అభ్యర్థులకు టిక్కెట్లు ఇచ్చి రంగంలోకి దింపుతామని ఇదివరకే ప్రకటించడం బిఆర్ఎస్ నేతలకు మింగుడుపడడం లేదు. కనీసం బిల్లు విషయం పక్కనబెట్టి తమ పార్టీ కూడా 42 శాతం బీసీలకు రిజర్వేషన్ ఇస్తామని ప్రకటించేందుకు సైతం అధైర్యం చేయడం లేదు. ఈ విషయంలో పార్టీ జిల్లా, మండల స్థాయి బీసీ నాయకులు పార్టీ నేతలపై ఒత్తిడి తెస్తున్నా పట్టించుకోవడం లేదని తెలుస్తోంది. ప్రభుత్వాన్ని కోల్పోయి, ఎంపీ స్థానాల్లో ఒక్కటి కూడా గెలుచుకోలేక, ఎంఎల్సీకి పోటీ కూడా చేయలేని పరిస్థితుల్లో ఉన్న బిఆర్ఎస్ పార్టీ మరోవైపు ట్యాపింగ్, కార్ రేస్, కాళేశ్వరం తో పాటు మరెన్నో కేసుల్లో విచారణ ఎదుర్కొంటున్న ఈ సమయంలో కనీసం కిందిస్థాయి కేడర్‌ను నిలుపుకునేందుకు అవకాశమున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో త అభ్యర్థులను గెలిపించుకునే ప్రయత్నాల్లో భాగంగా కార్యక్రమాలు రూపకల్పన చేసుకుంటున్నారు. కానీ ప్రధానమైన బీసీ నినాదం స్థానిక ఎన్నికలను ప్రభావితం చేస్తుందని, ఈ విషయంలో తాము పార్టీ పరంగా 42 శాతం లేక ఇంకా ఎక్కువగా రిజర్వేషన్ బీసీలకు ఇస్తామని ప్రకించే విషయంలో ఆ పార్టీ నేతలు సంశయిస్తున్నారు. బీసీలను మోసం చేసేందుకు కాంగ్రెస్ బీసీ బిల్లు, ఆర్డినెన్స్ చేస్తున్నారని విమర్శలకే పరిమితమవుతున్నారు.నామినేటెడ్ పదవుల్లో కూడా పార్టీలో క్రియాశీలకంగా వ్యవహరించే బీసీ నాయకులకు పెద్దపీట వేసేందుకు కూడా కాంగ్రెస్ ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. కొన్ని నియోజకవర్గాల్లో ఓసీ స్థానాలకు కేటాయించిన నామినేటెడ్ పదవులను బీసీ లకుకేటాయించే విషయంలో ముందుచూపు ప్రదర్శించింది. రాష్ట్రంలో నిర్ణయాత్మకమైన ఓటు కలిగి ఉన్న బీసీ లకు ప్రాధాన్యత ఇచ్చే విషయంలో కాంగ్రెస్ వడివడిగా అడుగులు వేస్తున్న ఈ సమయంలో ఇంటిపోరుతో ఇబ్బందులు పడుతున్న బిఆర్ఎస్ భవితవ్యంపై ఆ పార్టీలోని నాయకులే ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.బీసీ రిజర్వేషన్ల విషయంలో ఎవ్వరూ తగ్గేదేలే అన్నట్లున్నారు..! బిల్లు ఆమోదం కోసం ఎందాకైనా వెళ్తామంటోంది తెలంగాణ ప్రభుత్వం. రాష్ట్రపతిని కలిసి విజ్ఞప్తి చేయాలని మంత్రివర్గం నిర్ణయించింది. ఆగస్ట్ 5 నుంచి 7 వరకు ఢిల్లీ వేదికగా రేవంత్ బృందం కార్యాచరణ అమలు చేయనుంది. సామదాన భేద దండోపాయం ద్వారా బీసీ రిజర్వేషన్లను సాధిస్తామంటున్నారు ప్రభుత్వ పెద్దలు.మీరేంటి బీసీల కోసం పోరాడేది.. అసలు పోరాటమంటే ఏంటో చూపిస్తామంటోంది బీఆర్ఎస్. బీసీ రిజర్వేషన్లపై రాష్ట్రపతిని కలుస్తామంటున్నారు కారుపార్టీ నేతలు. ఢిల్లీ రావాలని కేసీఆర్‌ను నేతలు కోరగా.. సరే వెళ్లి కలుద్దామని చెప్పినట్లు తెలుస్తోంది. ఆతర్వాత కూడా ఫలితం లేకపోతే.. మున్ముందు ఇంకాస్త దూకుడుగా ముందుకెళ్తామంటున్నారు నేతలు. బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్ డ్రామాలాడుతోందని..దమ్ముంటే కార్పొరేషన్ చైర్మన్లు బీసీలకు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. ఇటు బీజేపీ నేతలు మాత్రం కాంగ్రెస్ ప్రభుత్వంపై కన్నెర్ర చేస్తున్నారు. అది BC బిల్లు కాదు..ముస్లిం రిజర్వేషన్ బిల్లు అంటున్నారు. బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్‌కు చిత్తశుద్ధి లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ముస్లింలకు కేటాయించిన 10శాతం రిజర్వేషన్లను తొలగిస్తేనే బిల్లుకు మద్దతిస్తామంటున్నారు.ఎమ్మెల్సీ కవిత సైతం బీసీ బిల్లు సాధన కోసం పోరుకు సిద్ధమయ్యారు. ఆగస్టు 4, 5, 6 తేదీల్లో 72 గంటల దీక్ష చేయనున్నట్లు ప్రకటించారు. గవర్నర్ దగ్గర పెండింగ్‌లో ఉన్న అర్డినెన్స అంశంపై ప్రభుత్వం సుప్రీంకోర్టు ఎందుకు వెళ్లడం లేదని ప్రశ్నించారు. బీసీ బిల్లు సాధన విషయంలో కాంగ్రెస్ పార్టీకి చిత్తశుద్ధి ఉంటే.. అఖిలపక్షం ఏర్పాటు చేసి ఢిల్లీకి తీసుకెళ్లాలన్నారు కవిత.మొత్తంగా... ఓవర్ టు ఢిల్లీ అంటున్నాయి తెలంగాణలోని పొలిటికల్ పార్టీలు. మరి పార్టీల ఒత్తిడితో కేంద్రం దిగొస్తుందా..? బిల్లుకు ఆమోదం తెలుపుతుందా..? అన్నది చూడాలి.



## కాలనీల అభివృద్ధిలో సంక్షేమ సంఘాల పాత్ర కీలకం

- ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

జయభేరి, కుషాయిగూడ, జూలై 31 :

కాలనీల అభివృద్ధిలో సంక్షేమ సంఘాల పాత్ర కీలకమని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. చర్లపల్లి డివిజన్ కుషాయిగూడ శ్రీ సాయి కృష్ణ ఎంక్లేవ్ లో గురువారం జరిగిన కాలనీ సంక్షేమ సంఘం భవన నిర్మాణ భూమి పూజ కార్యక్రమంలో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షేమ సంఘం సభ్యుల ఆధ్వర్యంలో శ్రీ సాయి కృష్ణ ఎంక్లేవ్ అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. కాలనీ అభివృద్ధి కోసం అవసరమైన నిధులను మంజూరు అయ్యేలా చొరవ తీసుకుంటానని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి స్పష్టం చేశారు. శ్రీ సాయి కృష్ణ ఎంక్లేవ్ అధ్యక్ష కార్యదర్శి వర్గం సభ్యులు రామచంద్ర రెడ్డి, తిరుమల్ రెడ్డి, వీణా, దేవి గీత తదితరులు ఎమ్మెల్యే లక్ష్మారెడ్డికి శాలువా కప్పి సత్కరించారు. ఈ కార్యక్రమంలో చర్లపల్లి కాలనీల సమాఖ్య CCS అధ్యక్షులు ఎంపల్లి పద్మా రెడ్డి, నాయకులు నేమూరి మహేష్‌గౌడ్, సప్పిడి శ్రీనివాస్ రెడ్డి, గంప కృష్ణ,బి.వి. నరసింహారెడ్డి, ఎస్ ఏ రహీం, తాళ్ల వెంకటేష్ గౌడ్, జై కృష్ణ, సంపత్, ప్రసాద్ రెడ్డి, చల్ల వెంకటేశ్, శేఖర్ నాయక్, బాలాజీ, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## హైడ్రా కమిషనర్ రంగనాథ్ ని కలిసిన ఉప్పల్ ఎమ్మెల్యే




జయభేరి, ఉప్పల్ :

హైడ్రా కమిషనర్ రంగనాథ్ ని బుద్ధ భవన్ లో మర్యాద పూర్వకంగా కలిసి ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని కాప్రా, నాచారం డివిజన్ పరిధిలోని HMT Nagar చెరువు, పటేల్ కుంట, అలాగే రామాంతపూర్ పెద్ద చెరువు, చిన్న చెరువుల్లో సుందరీకరణ పూడిక తీత గురించి చర్చించడం జరిగింది. సానుకూలంగా స్పందించిన హైడ్రా కమిషనర్ రంగనాథ్ త్వరలోనే వచ్చి అన్ని చెరువులు చూసి పనులు ప్రారంభిస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో BRS పార్టీ గ్రేటర్ నాయకులు సాయి జెన్ శేఖర్, గంధం నాగేశ్వర్ రావు, బైరీ నవీన్ గౌడ్, నేమూరి మహేష్ గౌడ్ కాలేరు నవీన్, ఇంద్రయ్యా, జెట్టి కిషోర్, భాషపల్లి నిరంజన్ చారి, రాంరెడ్డి, ఉపేందర్, కట్ట బుచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.


## భూగర్భ డ్రైనేజ్ పైప్ లైన్ పనులను పరిశీలించిన కార్పొరేటర్ కళ్లెం



జయభేరి, హయత్ నగర్ :

హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి నేడు డివిజన్లోని దుర్గా నగర్ కాలనీలో జరుగుతున్న నూతన భూగర్భ డ్రైనేజ్ పైప్ లైన్ పనులను సంబంధిత సిబ్బందితో, కాలనీ వాసులతో కలిసి పరిశీలించడం జరిగింది, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాబోవు కాలంలో కాలనీవాసులకు ఏలాంటి ఇబ్బందులు తలెత్తకుండా లెవెల్స్ సరి చూసుకుంటూ భూగర్భ డ్రైనేజ్ పైప్ లైన్ నిర్మాణం చేపట్టాలని సంబంధిత సిబ్బందికి వారు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి డివిజన్ ప్రధాన కార్యదర్శి ఎర్రవెలి సత్యనారాయణ, కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు వెంకటనారాయణ, శ్రీనివాస్, వీరస్వామి, లింగస్వామి, శంకర్, వెంకటేష్, నగేష్, గణపతి రావు, కాలనీ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## జూబ్లీ హిల్స్ ఉప ఎన్నిక.. డివిజన్‌లో బూత్ కమిటీ సమావేశం



జయభేరి, జూబ్లీ హిల్స్ :

జూబ్లీ హిల్స్ నియోజకవర్గం ఉప ఎన్నికల నేపథ్యంలో రహమత్‌నగర్ డివిజన్‌లో బూత్ స్థాయిలో పార్టీని బలోపేతం చేసేందుకు నిర్వహించిన బూత్ కమిటీ సమావేశం ఘనంగా జరిగింది. ఈ సమావేశానికి స్థానిక కార్పొరేటర్ సీఎన్ రెడ్డి అధ్యక్షత వహించారు. సభకు ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ రాష్ట్ర రోడ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్, కాంగ్రెస్ సీనియర్ నేత మల్‌రెడ్డి రాంరెడ్డి పార్టీ శ్రేణులను ఉద్దేశించి మాట్లాడుతూ.. "బూత్ స్థాయిలో కార్యకర్తల శక్తి మరియు సమన్వయం విజయానికి పెద్ద పీట. ప్రతి ఓటరుకు మన అభిప్రాయాలను చేరవెయ్యాలంటే, బూత్ కమిటీలే నేరుగా ప్రజలతో మమేకమయ్యే వేదికలు. ఈ ఎన్నికలో ప్రతి ఒక్కరూ బాధ్యతతో ముందుకు రావాలి" అని పిలుపునిచ్చారు. సమావేశంలో బూత్ కమిటీ సభ్యులు, యువ నాయకులు, మహిళా విభాగం ప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అలాగే, ఎన్నికల్లో పార్టీ విజయాన్ని సాధించాలంటే ప్రణాళిక, సమిష్టి కృషి, మరియు పట్టుదల అవసరమని స్పష్టం చేశారు. ప్రతి బూత్‌పై ఓటర్ల వివరాలను సమగ్రంగా పరిశీలించి, ప్రతి ఇంటిని సంప్రదించాలనే ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు డాచర్లపల్లి శ్రీపాల్ రెడ్డి, పన్యాల జైపాల్ రెడ్డి, మెగావత్ గణేష్ నాయక్, తోకటి కిరణ్, కారుకొండ శివ తదితరులు పాల్గొన్నారు.



# ఊపిరి ఊయలలాగా..

హృతిక్ రోషన్, ఎన్టీఆర్ కలిసి నటించిన స్పైయాక్షన్ థ్రిల్లర్ 'వార్2'పై రోజురోజుకీ అంచనాలు పెరిగిపోతున్నాయి. ఎన్టీఆర్ నటించిన తొలి స్ట్రెయిట్ బాలీవుడ్ చిత్రమిదే కావడంతో ఆయన అభిమానులు ఈ సినిమాపై ప్రత్యేకంగా దృష్టిపెట్టారు. ఈ నేపథ్యంలో ఆగస్ట్ 14న ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకురానుంది. తెలుగులో సితార ఎంటర్‌టైన్‌మెంట్ సంస్థ రిలీజ్ చేస్తున్నది. విడుదల తేదీ సమీపిస్తుండటంతో చిత్ర బృందం మ్యూజికల్ ప్రమోషన్స్ జోరు పెంచింది. గురువారం 'అవన్ జావన్..' అనే రొమాంటిక్ గీతాన్ని విడుదల చేశారు. తెలుగులో ఈ పాటకు చంద్రబోస్ సాహిత్యాన్నందించారు. 'ఊపిరి ఊయలలాగా..' అంటూ చక్కటి భావాలతో ఈ పాట సాగింది. ప్రీతమ్ బాణీ సమకూర్చిన ఈ పాటను శాశ్వత్‌సింగ్, నిఖితా గాంధీ ఆలపించారు. హృతిక్‌రోషన్, కథానాయిక కియారా అద్వాణీలపై ఈ పాటను చిత్రీకరించారు. యశ్‌రాజ్ ఫిల్మ్స్ పతాకంపై ఆదిత్యచోప్రా ఈ చిత్రాన్ని నిర్మించారు. పాన్ ఇండియా స్థాయిలో విడుదలకానుంది.

# మరోసారి త్రిపాత్రాభినయం?



ఒకే సినిమాలో బహుపాత్రల్ని అభినయించడంలో దేశంలోనే స్వర్గీయ ఎన్టీఆర్‌ది ఓ రికార్డ్. ఆయన వారసుడిగా తెరంగేట్రం చేసిన బాలకృష్ణ.. ఈ విషయంలో తండ్రికి తగ్గ తనయుడు అనిపించారు. ఇప్పుడున్న హీరోల్లో బాలకృష్ణ చేసినన్ని ద్విపాత్రాభినయాలు ఏ హీరో చేయలేదు. 'అధినాయకుడు' సినిమాలో ఏకంగా త్రిపాత్రాభినయం కూడా చేసేశారు బాలకృష్ణ. తాజా సమాచారం ప్రకారం త్వరలో మరోసారి ఆయన త్రిపాత్రాభినయం చేయబోతున్నారు. ఆ వివరాల్లోకెళ్తే.. ప్రస్తుతం బాలయ్య 'అఖండ 2' షూటింగ్‌లో బిజీగా ఉన్నారు. ఈ సినిమా సెప్టెంబర్ 25న విడుదల కానుంది. అనంతరం గోపీచంద్ మలినేని సినిమాను సెట్స్‌మీదకు తీసుకెళ్తారు బాలయ్య. ఈ సినిమా నిర్మాణంలో ఉండగానే స్వీయ నిర్మాణంలో 'ఆదిత్య 999'ను కూడా పట్టాలెక్కించేందుకు ప్రణాళికలు రచిస్తున్నారు బాలయ్య. క్రిష్ జాగర్లమూడి ఈ చిత్రానికి దర్శకుడు. బాలకృష్ణ త్రిపాత్రాభినయం ఈ సినిమాలోనే అని తెలుస్తున్నది. ఈ సినిమా ప్రీక్వెల్ అయిన 'ఆదిత్య 369'లో బాలకృష్ణ శ్రీకృష్ణదేవరాయలుగా, కృష్ణకుమార్‌గా ద్విపాత్రాభినయం చేశారు. త్వరలో పట్టాలెక్కనున్న సీక్వెల్‌లో కథానుగుణంగా మూడు పాత్రలకు అవకాశం ఉంది. అయితే.. దర్శకుడు క్రిష్ ఆలోచన అందుకు భిన్నంగా ఉందట. కథలో చిన్న చిన్న మార్పులు చేసి, మూడు పాత్రలను రెండుగా కుదిస్తే బావుంటుందని క్రిష్ భావిస్తున్నారట. అయితే.. ఫైనల్ నిర్ణయం మాత్రం బాలయ్యదే. మూడు పాత్రలు ఉండాల్సిందేనని బాలకృష్ణ అంటే.. త్రిపాత్రాభినయం పక్కా. దర్శకుడి మాటకు తలొగ్గితే.. ద్విపాత్రాభినయమే. మరి ఏమవుతుందో చూద్దాం.



# కాస్త ఆలస్యంగా తొలి అడుగు

ప్రస్తుతం బాలీవుడ్‌లో శ్రీలీల ఓ సినిమా చేస్తున్న విషయం తెలిసిందే. కార్తీక్ ఆర్యన్ కథానాయకుడిగా నటిస్తున్న ఈ చిత్రానికి అనురాగ్ బసు దర్శకుడు. ఈ ఏడాది దీపావళికి సినిమాను విడుదల చేయనున్నట్టు మేకర్స్ గతంలో ప్రకటించారు. అయితే.. తాజాగా ఈ సినిమాను ఈ ఏడాది విడుదల చేయడం లేదంటూ దర్శకుడు అనురాగ్ బసు పెద్ద బాంబ్ పేల్చారు. అనురాగ్ నుంచి ప్రకటన రాగానే.. బీటౌన్ మీడియా ఈ సినిమాపై తోచిన రీతిలో కథనాలు అల్లేశాయి.
ఈ సినిమా కథతో రీసెంట్ బ్లాక్‌బస్టర్ 'సయారా' కథ పోలి ఉండటంతో కథలో మార్పులు చేర్పులు చేస్తున్నారని, అందుకే ఆలస్యం అవుతున్నదని ఓ కథనం విపరీతంగా వైరల్ అవుతున్నది. దీనిపై మళ్లీ అనురాగ్ స్పందించారు. "'సయారా' కథకూ మా కథకూ పొంతనే లేదు. హీరో కార్తీక్ ఆర్యన్ డేట్స్ ప్రాబ్లమ్ వల్లే సినిమా విడుదలను వచ్చే ఏడాదికి వాయిదా వేశాం. ఇప్పటికే షూటింగ్ 40 శాతం పూర్తయింది. మిగతా పార్ట్‌ని త్వరలోనే పూర్తి చేసి, వచ్చే ఏడాది మార్చిలో సినిమాను విడుదల చేస్తాం.' అని అనురాగ్ బసు తెలిపారు . ఏదేమైనా బాలీవుడ్‌లో శ్రీలీల చేస్తున్న తొలి సినిమా ఇలా వాయిదా పడటం ఆమె అభిమానుల్ని బాధకు గురిచేస్తున్నది. ప్రస్తుతం శ్రీలీల తెలుగులో పవన్‌కల్యాణ్‌కు జోడీగా 'ఉస్తాద్ భగత్‌సింగ్', తమిళంలో 'పరాశక్తి' చిత్రాల్లో నటిస్తున్న విషయం తెలిసిందే.



# రూ. 70 లక్షల నగలు కొట్టేసిన దొంగలు

నందమూరి నటసింహం లేటెస్ట్ మూవీ డాకు మహారాజ్ చిత్రంలో దబిడి దిబిడి ఐటమ్ సాంగ్‌లో స్టెప్పులతో ఓ ఊపు ఊపేసిన అందాల ముద్దుగుమ్మ ఊర్వశి రౌతేలా అందరికి గుర్తుండే ఉంటుంది. ఈ బాలీవుడ్ బ్యూటీకి లండన్‌లో ఓ షాకింగ్ అనుభవం ఎదురైంది. వింబుల్డన్ టోర్నీకి హాజరై భారత్‌కు తిరుగు ప్రయాణంలో ఉన్న ఆమె లగ్జరీ సూట్‌కేస్ గాట్‌విక్ ఎయిర్‌పోర్ట్‌లో మాయం కావడంతో తీవ్ర నిరాశకు గురయ్యారు. ఆ సూట్‌కేస్‌లో సుమారు రూ. 70 లక్షల విలువైన ఆభరణాలు ఉన్నట్లు ఊర్వశి తెలిపారు. తన విలువైన వస్తువులు గల్లంతవ్వడాన్ని ఊర్వశి తన ఇన్‌స్టాగ్రామ్ ద్వారా పంచుకుంటూ, ఎమిరేట్స్ ఎయిర్‌లైన్స్, వింబుల్డన్ అధికారులను ట్యాగ్ చేశారు. ఈ సంఘటనపై ఆమె స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేసినప్పటికీ, ఎయిర్‌పోర్ట్ సిబ్బంది నుంచి తగిన సహకారం అందలేదని వాపోయారు. గాట్‌విక్ ఎయిర్‌పోర్ట్ వర్గాల నుంచి ఇప్పటివరకు స్పందన లేకపోవడంతో అభిమానులు, నెటిజన్లు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇది ఊర్వశి రౌతేలా ఎదుర్కొన్న తొలి చేదు అనుభవం కాదని చెప్పాలి. 2023లో జరిగిన కాన్స్ ఫిల్మ్ ఫెస్టివల్ సమయంలో రూ. 45 లక్షల విలువైన చెవిపోగు పోగొట్టుకుంది. అలానే గతంలో ఆమె ఐఫోన్ కూడా చోరీకి గురయ్యిందని స్వయంగా వెల్లడించారు. వరుసగా ఇలా విలువైన వస్తువులు కోల్పోవడం ఆమె అభిమానులను ఆందోళనలోకి నెట్టేస్తోంది. కాగా ఈ నెల ప్రారంభంలో లండన్‌లో జరిగిన వింబుల్డన్ ఛాంపియన్‌షిప్ 2025లో మహిళల సింగిల్స్ ఫైనల్ మ్యాచ్‌కు ఊర్వశి హాజరైంది.

# ఓటీటీని షేక్ చేస్తోన్న రొమాంటిక్ అండ్ బోల్డ్ వెబ్ సిరీస్..
# ఫస్ట్ వీక్‌లోనే ఏకంగా 25 మిలియన్ల వ్యూస్



ఓటీటీలో పాపులర్ ఫ్రాంఛైజీ వెబ్ సిరీస్ అదరగొడుతోంది. ఇప్పటికే ఈ సిరీస్ లో రెండు పార్ట్ లు రాగా ఇటీవలే మూడో సీజన్ స్ట్రీమింగ్ కు వచ్చేసింది. యూత్ ఫుల్ రొమాంటిక్ గా తెరకెక్కిన ఈ సిరీస్ రికార్డు స్ట్రీమింగ్ వ్యూస్ తో దూసుకెళుతోంది. ఇటీవలే ఓటీటీలో స్ట్రీమింగ్ కు వచ్చిన ఈ సిరీస్ కు గత సీజన్ల కంటే ఎక్కువ వ్యూస్ వస్తున్నాయి. మూడో సీజన్ కు మొదటి వారంలోనే 25 మిలియన్ల వ్యూస్ వచ్చాయి. అంటేప్రపంచవ్యాప్తంగా సుమారు 2.5 కోట్ల మంది ఈ వెబ్ సిరీస్ ను వీక్షించారన్నమాట. సీజన్ 2 తో పోలిస్తే ఇది 40 శాతం ఎక్కువని ఓటీటీ సంస్థ పేర్కొంది.
జూన్ 2022 లో ఫస్ట్ సీజన్ స్ట్రీమింగ్ కు రాగా, జూలై 2023 లో ఈ సిరీస్ రెండవ సీజన్ విడుదలైంది. సెకెండ్ సీజన్ మొదటి వారంలో 17.9 మిలియన్ల వ్యూస్ సాధించింది. ఇప్పుడు ఈ రికార్డును మూడో సీజన్ బద్దలు కొట్టింది. అలాగే మొదటి సీజన్ మొదటి వారంలో వచ్చిన దానికంటే తాజా గణాంకాలు దాదాపు మూడు రెట్లు ఎక్కువని రిపోర్టులు చెబుతున్నాయి. ఇక ఈ సిరీస్ కథ విషయానికి వస్తే.. సమ్మర్ వెకేషన్ కోసం వెళ్లిన అమ్మాయికి.. అక్కడ ఇద్దరు అబ్బాయిలతో లవ్, రిలేషన్ షిప్, బ్రేకప్.. ఇలా యూత్ ఫుల్ ఎంటర్ టైనింగ్ కంటెంట్ తో తెరకెక్కడంతో ఈ సిరీస్ కు రికార్డు స్థాయిలో వ్యూస్ వస్తున్నాయి. పైగా ఇందులో హాట్ సీన్స్ కూడ బాగానే ఉన్నాయి. బెల్లీ, జెర్మియా, కాన్రాడ్ అనే మూడు పాత్రల మధ్య నడిచే ఈ రొమాంటిక్ స్టోరీలో ట్విస్టులు కూడా బాగానే ఉన్నాయి.
ఈ రొమాంటిక్ అండ్ బోల్డ్ వెబ్ సిరీస్ పేరు.. 'ది సమ్మర్ ఐ టర్న్డ్ ప్రెటీ సీజన్ 3. ఇందులో లోలా తుంగ్, జాకీ చుంగ్, రాచెల్ బ్లాంచర్డ్, క్రిస్టోఫర్ బ్రినీ, గావిన్ కాసలెగ్నో, సీన్ కౌఫ్మన్, ఆల్ఫ్రెడో నార్సిసో తదితరులు నటించారు . జెన్నీ హాన్ రాసిన అదే పేరుతో వచ్చిన నవల ఆధారంగా ఈ సిరీస్ రూపొందింది. కాగా అమెజాన్ ప్రైమ్ వీడియోలో స్ట్రీమింగ్ అవుతోన్న ఈ సిరీస్ లో ప్రతి వారం ఒక కొత్త ఎపిసోడ్ స్ట్రీమింగ్ కు వస్తుంది. కాగా పేరుకు తగ్గట్టుగానే ఈ రొమాంటిక్ అండ్ బోల్డ్ సిరీస్ లో రొమాంటిక్ సన్నివేశాలు ఎక్కువగానే ఉన్నాయి. కాబట్టి పిల్లలతో కలిసి అసలు చూడొద్దు.

Printed and Published, Editor & Owned by **MOTHE RAGHU THIRUPATHI REDDY**, Printed at Hamara Warangal Printers and Graphics, # 25-8-182, Babuji Nagar, Kazipet, Warangal, Telangana - 506003.
Published at # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500039. **Cell: 9391 544 889. RNI No: TGTEL/25/A0314.** email: jayabherinews@gmail.com, www.jayabheridaily.com